


ముంచుకొస్తోన్న.. మొంథా

- ఐఎండీ హెచ్చరికలు జారీ
- తీవ్ర ప్రభావం చూపే అవకాశం
- తుపాను ప్రకటనతో రైతుల ఆందోళన
- అధికారుల అప్రమత్తం.. ముందస్తు చర్యలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారి మొంథా పేరుతో ముంచుకొస్తోంది. తుపాను ప్రభావంతో గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అతి భారీగా వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. పల్నాడు జిల్లాపైనా ప్రభావం ఉండవచ్చని అధికారులు అప్రమత్తమయ్యారు. తుపాను ప్రభావంతో జిల్లాలో 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. పంట చేతికొచ్చే తరుణంలో తుపానుతో నిండా మునిగిపోతామని రైతులు ఆవేదన చెందుతున్నారు. వరి, పత్తి వంటి పంటలు కోత దశకు వచ్చిన నేపథ్యంలో నాలుగు రోజులు వర్షాలపై వాతావరణశాఖ హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కురిసిన వర్షాలతో నష్టపోయామని.. ముంచుకొస్తోన్న మొంథా ముంచేస్తుందని వాపోతున్నారు. పంట ఏ దశలో ఉన్నప్పటికీ తుపాను వలన అధిక వర్షపాతం నమోదైతే చేతి కొచ్చే దిగుబడులు నీటిపాలవుతాయని రైతులు ఆవేదన చెందు తున్నారు. భారీ వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. తపాను ప్రభావంతో 27 నుంచి 29 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు (మిగతా 7వ పేజీలో)



నీటిలో నానుతున్న పత్తి పంట



వెల్దుర్తిలో పత్తి పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా

అప్రమత్తంగా ఉండాలి

- తక్షణ సహాయానికి 08647-252999
- అధికారులతో కలెక్టర్ సమీక్ష.. వెల్దుర్తిలో పంటల పరిశీలన

(నరసరావుపేట, మాచర్ల, ఆంధ్రజ్యోతి)

మొంథా తపాను ప్రభావంతో 27 నుంచి 29 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ శనివారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. నాలుగు రోజులు విస్తృతంగా వర్షాలు పడే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు సహాయం కోసం 08647-252999 నెంబర్‌తో కంట్రోల్‌రూమ్‌ను అందుబాటులో ఉంటుందన్నారు. మండల, డివిజన్ స్థాయిల్లో కూడా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

వెల్దుర్తిలో పర్యటన..

వెల్దుర్తిలో పత్తి పంటను శనివారం కలెక్టర్ పరిశీలించారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వెల్దుర్తిలో పత్తి పంటను పరిశీలించారు. కోత దశలో ఉన్న పంటలను కాపాడుకునే మార్గాలను రైతులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి జగ్గారావు, ఆర్డీవో మురళీ కృష్ణ, ఏడీఏ జగదీశ్వరరెడ్డి, ఏవో బాలాజీ గంగాధర్, తహసీల్దార్ రాజశేఖరనాయక్, ఎంపీడీవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



హార్బర్‌లో 1వ నెంబరు హెచ్చరిక

రేపల్లె: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా బలపడుతున్న నేపథ్యంలో నిజాంపట్నం హార్బర్‌లో 1వ నెంబర్ ప్రమాదహెచ్చరికను ఎగురవేసినట్లు పోర్టు అధికారులు తెలిపారు. సముద్రంలో అలల ఉధృతి ఎక్కువగా ఉంది. ఈదురుగాలులు కూడా వీస్తున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా ఉండటంతో వేట చేసే పరిస్థితి లేక మత్స్యకారుల బోట్లు జెట్టీలకే పరిమితమయ్యాయి.



యూరియా బస్తా రూ. 450

- అధిక వర్షాలకు పొలాల్లో నిలిచిన నీరు
- పంటల సంరక్షణకు యూరియా వినియోగం
- ఒక్కసారిగా పెరిగిన డిమాండ్..
- సరఫరాలో జాప్యం.. అన్నదాతలకు శాపం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

అధిక వర్షాలతో పంటలు ఉరకెత్తుతున్నాయి. పంటలను కాపాడుకునేందుకు రైతులు యూరియాను వినియోగిస్తున్నారు. రైతులందరూ పంటలకు ఒకే సమయంలో యూరియా వాడాల్సిన పరిస్థితులు ఏర్పడటంతో డిమాండ్ పెరిగింది. దీనిని కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో యూరియా బస్తా రూ.420 నుంచి రూ.450 వరకు విక్రయిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని వ్యవసాయ అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పెరిగిన డిమాండ్ కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రైవేట్ షాపులపై పర్యవేక్షణ కొరవడడంతోనే అధిక ధరకు యూరియా విక్రయిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఎరువుల సరఫరాలో జరగుతున్న జాప్యం రైతులకు శాపంగా పరిణమిస్తోంది.

ఆర్ఎస్కేలకు నిలిచిన సరఫరా

అల్పపీడన ప్రభావంతో జిల్లా అంతటా (మిగతా 7వ పేజీలో)

నీటి సంఘాలకు.. జీఎస్టీ బాదుడు

వైసీపీ పాలనలో ఐదేళ్లు పాడుబెట్టిన సాగర్ కాలువలను కూటమి ప్రభుత్వం బాగు చేసింది. పూర్తి స్థాయిలో పనులు జరగడంతో చివరి భూములకు సైతం సాగునీరు సరఫరా జరుగుతోంది. నీటి సంఘాల ఆధ్వర్యంలో కాలువుల మరమ్మతులు నిర్వహించారు. ఈ పనులకు జీఎస్టీ విధించారు. కాంట్రాక్టర్లు చేపట్టే పనులకు ఉన్న జీఎస్టీ విధానాన్ని నీటి సంఘాలకూ అమలు చేశారు. దీంతో చేపట్టిన మర్మమతుల పనులకు రూ.4.49 కోట్లు జీఎస్టీ చెల్లించాల్సి వస్తోంది. దీంతో నీటి సంఘాలు గుడ్లు తేలేస్తున్నాయి. 12 శాతం జీఎస్టీని అమలు చేశారని.. దీనిని రద్దు చేయాలని నీటి సంఘాలు కోరుతున్నాయి. చేసిన పనులకు నేటి వరకు బిల్లులు చెల్లించలేదని సంఘాల ప్రతినిధులు వాపోతున్నారు.

- కాల్వల మరమ్మతులకు 12 శాతం జీఎస్టీ
- బిల్లుల చెల్లింపులోనూ జాప్యం
- రూ.37.44 కోట్ల వ్యయంతో 801 పనులు
- జీఎస్టీ వసూలు రూ.4.49 కోట్లు



మైనర్ కాలువలో పూడికతీత (పాతచిత్రం)

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సాగర్ కుడి కాలువ పరిధిలో అధ్వానంగా ఉన్న మేజర్, మైనర్, సబ్ మైనర్ కాలువల మరమ్మతులకు ప్రభుత్వం రూ.37.44 కోట్లు నిధులు విడుదల చేసింది. జలవనరుల శాఖ గుర్తించిన 801 అత్యవసర పనులను చేపట్టిన నీటి సంఘాలు పనులను పూర్తి చేశాయి. కాలువల్లో పూడిక తీత, కంప చెట్ల తొలగింపు, కట్టల పటిష్టత, కట్టడాల పునరుద్ధరణ వంటి పనులు చేశారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలోని నాగార్జున సాగర్ లింగంగుంట్ల, ఒంగోలు సర్కిల్ పరిధిలో 801 అత్యవసర మరమ్మతులు పూర్తి చేశారు. ప్రతి నియోజకవర్గం పరిధిలో దాదాపు రూ.2 కోట్ల వ్యయంతో కాలువల మరమ్మతులు జరిగాయి.

బిల్లుల్లో జాప్యం.. జీఎస్టీ శాపం

నీటి సంఘాలు నిర్వహించిన మరమ్మతుల పనులకు జలవనరుల శాఖ అధికారులు బిల్లులు సిద్ధం చేశారు. అయితే బిల్లుల చెల్లింపులో జాప్యం జరగుతోందని నీటి సంఘాలు చెబుతున్నాయి. మరమ్మతుల వ్యయం అంచనా ల్లోనే 12 శాతం జీఎస్టీ చెల్లించే విధంగా పొందు పరిచారు. ఈ విషయం తెలియక నీటి సంఘాలు పనులు పూర్తి చేశాయి. అంచనా వ్యయం మేరకు పూర్తిగా బిల్లులు చెల్లిస్తారని అవి భావించాయి.

ప్రభుత్వం పునరాలోచన చేయాలి

ఏళ్ల తరబడి కాలువలకు మరమ్మతులు చేయపోవడంతో.. కొన్ని నీటి సంఘాల పరిధిలో రైతులను భాగస్వాములను చేసి వ్యయం అంచనాకు మించి పనులు చేశారు. తీరా బిల్లుల్లో జీఎస్టీ చూపించడంతో తాము తీవ్రంతా నష్టపోతామని (మిగతా 7వ పేజీలో)

కారంపూడిలో మెలియాయిడోసిస్

గుంటూరులో చికిత్స పొందుతున్న బాధితుడు

కారంపూడి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కారంపూడికి చెందిన పాన్‌షాపు నిర్వాహకుడు సయ్యద్ వలికి మెలియాయిడోసిస్ వ్యాధి లక్షణాలు ఉన్నట్లు సమాచారం. రెండు నెలలుగా జ్వరం, నొప్పులతో బాధపడుతున్న వలి కారంపూడి, నరసరావుపేటలోని ఆస్పతుల్లో చికిత్స పొందినా జ్వరం తగ్గలేదు. మూత్రపిండాలు, కాలేయం దెబ్బతిన్నట్లు వైద్యులు గుర్తించి మెరుగైన వైద్యం కోసం వలిని గుంటూరులోని జీజీహెచ్‌కు తరలించారు.



పరిసరాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ రవి

నిర్ధారణ కాలేదన్న డీఎంహెచ్‌వో

వలికి మెలియాయిడోసిస్ లక్షణాలు ఉన్నట్లు తెలియడంతో డీఎంహెచ్‌వో డాక్టర్ రవి శుక్రవారం కారంపూడికి చేరుకున్నారు. పట్టణంలోని వలి ఇంటి పరిసరాల్లోని డ్రెయిన్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడతూ వలికి మెలియాయిడోసిస్ వ్యాధి సోకినట్లు ఇంకా నిర్ధారణ కాలేదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఉండాలని ప్రజలకు సూచించారు.

గణపవరంలో రెండు చోరీలు

- రూ.5 లక్షల విలువైన విద్యుత్ సామగ్రి అపహరణ

నాదెండ్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గణపవరం గ్రామంలో వేర్వేరు ప్రాంతాల్లో దుండుగులు చోరీలకు పాల్పడ్డారు. సుమారు రూ.5 లక్షలకు పైగా విలువైన విద్యుత్ సామగ్రి ఎత్తుకెళ్లారు. శ్రీ వరసిద్ధి వినాయక ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ట్రాన్స్‌పార్మర్‌ను పగలగొట్టి 180 కేజీల రాగి తీగ, ఆయిల్‌ను చోరీ చేశారు. అదే విధంగా లింగంగుంట్ల రహదారి పక్కన ఉన్న వీరాంజనేయస్వామి దేవస్థానంలో సుమారు రూ.50 వేలు విలువైన కేబుల్‌తో పాటు సౌండ్ సిస్టం యాంపి వైర్, గ్యాస్ సిలిండర్ తదితర వస్తువులను అపహ రించారు. ఎత్తిపోతల నిర్వాహకుడు పెదవల్లి రామారావు, దేవాలయ కమిటీ సభ్యుడు కాట్రు శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ పుల్లారావు విచారణ చేపట్టారు.

నాలెడ్జ్ సెంటర్ పూర్తి చేయాలి

- గుండ్లపల్లిలో పనులను పరిశీలించిన కలెక్టర్ కృతికా శుక్లా



అధికారుల నుంచి వివరాలు సేకరిస్తున్న కలెక్టర్

నకరికల్లు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నాలెడ్జ్ సెంటర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కృతికాశుక్ల ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని గుండ్లపల్లిలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం నిర్మిస్తున్న భవనాలను శనివారం ఆమె పరిశీలించారు. పరిపాలన భవనం, రైతుల వసతి గృహం, శిక్షణ కేంద్రం, బ్యాక్ హౌస్, స్టోరైజ్ గోడౌన్‌లో జరుగుతున్న పనులను పరిశీలించి వేగవంతంగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి షేక్ నబీరసూల్, తహసీల్దార్ కే పుల్లారావు తదితరులు ఉన్నారు.

- మాచర్ల: మండలంలోని రాయవరంలో జరుగుతున్న వాటర్ గ్రిడ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. పల్నాడులో తాగునీటి సమస్య పరిష్కారానికి ఈ పథకం కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి పారుదల శాఖ సీఈ సత్యనారాయణ, అడ్వైజర్ తోట ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వారు వదిలేశారు.. వీరు పూర్తిచేశారు

- రూ.3 కోట్లతో పుర కార్యాలయం నిర్మాణం
- ప్రారంభోత్సవానికి సిద్ధమైన మున్సిపల్ భవనం

పిడుగురాళ్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు పిడుగురాళ్ల పురపాలక సంఘ కార్యాలయ భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. గత టీడీపీ ప్రభుత్వంలో నిధులు మంజూరు కాగా వైసీపీ హయాంలో పట్టించుకోలేదు. మళ్లీ టీడీపీ ప్రభుత్వంలోనే నూతన భవనాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దారు. త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. 2014లో గ్రేడ్-2 మున్సిపాల్టీగా మారినా పంచాయతీ కార్యాలయంలో కార్యకలాపాలు జరుగు తున్నాయి. ఈ క్రమంలో హోదా పెరగడంతో పాటు పట్టణ ప్రజలకు సేవలు అందేలా 2018-19లో ఎమ్మెల్యే మున్సిపాల్టీ భవన నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేయించారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో తొలుత నిర్మాణ పనులపై అప్పటి పాలకులు పట్టించుకోలేదు. పైగా రూ.2 కోట్లలో కేవలం రూ.40 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. పనులు అసంపూర్తిగా ఉన్నా ఎన్నికలకు రెండేళ్ల ముందు వైసీపీ ప్రజాప్రతినిధులు హడావుడిగా మున్సిపల్ కార్యాల యాన్ని ప్రారంభించారు. అసంపూర్తి గా ఉన్న భవన నిర్మాణంపై మళ్లీ ఎమ్మెల్యే యరపతినేని దృష్టి సారించారు. ఈ క్రమంలో నిధులు సరిపోకపోవడంతో ఎమ్మెల్యే అదనంగా రూ.కోటి 20 లక్షలు మంజూరు చేయించారు. ఈ క్రమంలో కార్యాలయానికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు, కార్యాలయంలో ఛైర్‌పర్సన్ చాంబర్, కమిషనర్ గది, విశాలమైన కౌన్సిల్ హాలు, శాఖల వారీగా 9 గదులను అధునాతనంగా తీర్చిదిద్దారు. కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది.





శాఖల వారీగా ఏర్పాటు చేసిన గదులు

చరిత్ర పుటల్లోకి ఫిల్మ్ చాంబర్?

30 ఏళ్ల భవనాల కూల్చివేతకు రంగం సిద్ధం.. భారీ వాణిజ్య భవనం నిర్మాణానికి కసరత్తు

- లీజు ముగియకుండానే ఖాళీ ప్రయత్నం
- ఎలాగైనా అడ్డుకుంటామన్న మెజార్టీ సభ్యులు
- మొత్తం భవనం ఇండస్ట్రీకే వాడాలి: సురేశ్‌బాబు

(సినిమా డెస్క్)

గత మూడు దశాబ్దాలుగా జూబ్లీహిల్స్‌లోని ఫిల్మ్ చాంబర్ భవనం తెలుగు సినీ పరిశ్రమకు ఒక చిరునామాగా మారింది. అక్కడే నిర్మాతల మండలి, నిర్మాతల కోసం నిర్మించిన గదులు, రిక్రియేషన్ క్లబ్ మొదలైనవన్నీ ఉన్నాయి. ఈ ప్రాంతంలో కొందామంటే గజం భూమి దొరకదు. అలాంటిది ఎకరంపైనే విస్తీర్ణంలో ఉన్న ఫిల్మ్ చాంబర్ భవనాలపై కొందరి కన్ను పడింది. అక్కడున్న నిర్మాణాలన్నీ కూల్చేసి, బహుళ అంతస్తుల భవనం కట్టాలని వారు సంకల్పించారు. అయితే, తెలుగు సినీ పరిశ్రమకు వారసత్వంగా వస్తున్న చాంబర్ భవనాలను కూల్చొద్దని మెజారిటీ సభ్యులు కోరుకుంటున్నారు. వీరి విన్నపాలు వినకుండా ఫిల్మ్‌నగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ... ఫిల్మ్ చాంబర్ పాలక మండలిలో తమకు అనుకూలంగా ఉన్న కొందరితో కలిసి ఏకపక్షంగా భవనాలను కూల్చేందుకు రంగం సిద్ధం చేసింది. చాంబర్ పాలకమండలి గడువు ముగిసినా ఎన్నికలు జరపకుండా ఎప్పటికప్పుడు వాయిదా వేయడానికి కారణం కూడా కొత్త పాలకమండలి వస్తే బహుళ అంతస్తుల భవనం ప్రతిపాదనకు ఎక్కడ అడ్డం పడుతుందోనన్న భయంతోనే అని సభ్యులు ఆరోపిస్తున్నారు.

తొలి అడుగులు

మూడు దశాబ్దాల క్రితం తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు తరలి వస్తున్న సమయంలో సినీ పరిశ్రమలో పని చేసే వారికి ఇళ్ల స్థలాల అవసరాల కోసం ఫిల్మ్‌నగర్ సహకార హౌసింగ్ సొసైటీ ఏర్పడింది. అదే సమయంలో నిర్మాతలు, దర్శకులు, డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబిటర్ల వాణిజ్య అవసరాల కోసం భవంతులు అవసరమయ్యాయి. జి.హనుమంతరావు. రమేష్ ప్రసాద్, రామానాయుడు, వి.బి.రాజేంద్రప్రసాద్, డి.వి.ఎస్ రాజు, ఎం.ఎస్.రెడ్డి, సత్యచిత్ర సూర్యనారాయణ మొదలైన సినీ ప్రముఖులు ఉమ్మడిగా చేసిన విజ్ఞప్తి మేరకు హౌసింగ్ సొసైటీ రిక్రియేషన్ కోసం ఉద్దేశించిన భూమిలో కొంత చాంబర్‌కు లీజుకు ఇచ్చింది. ఇందులోనే చాంబర్ కొన్ని భవనాలు నిర్మించింది. నిర్మాణానికి సినీ ప్రముఖులు కూడా కొంత విరాళం ఇచ్చారు. అప్పట్లోనే 1.16 కోట్ల రూపాయల ఖర్చు అయిందని అంచనా. తర్వాత నాలుగేళ్లకు నిర్మాతల మండలికి, మరో 8 మంది నిర్మాతలకు హౌసింగ్ సొసైటీ మరికొంత భూమి ఇచ్చి లీజు ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రముఖ నిర్మాత వి.బి.రాజేంద్ర ప్రసాద్ కొండ మీద ఉన్న స్థలంలో దేవాలయాన్ని కూడా నిర్మించారు. ఇలా ఈ స్థలమంతా సినిమా ఇండస్ట్రీకి కేంద్ర బిందువుగా మారింది.

లీజు పూర్తయిందని..

ఈ భూమిని 30 సంవత్సరాలకు లీజుకు ఇచ్చారు. ఇది వచ్చే ఏడాది ముగుస్తుంది. నిర్మాతల మండలికి, నిర్మాతలకు ఇచ్చిన లీజులు మాత్రం 2030 దాకా ఉన్నాయి. ఇక్కడ భూముల ధరలు ఆకాశానికి అంటిన నేపథ్యంలో హౌసింగ్ సొసైటీ మొత్తం భూమిని స్వాధీనం చేసుకొని బహుళ అంతస్తుల భవనాన్ని కట్టాలనే ప్రతిపాదన తెచ్చింది. స్థలంలో చాంబర్, నిర్మాతల మండలి కార్యాలయాలు ఉన్నందున వారి అంగీకారం



కోసం ఏడాదిగా చాంబర్‌లో, నిర్మాతల మండలిలలో చర్చలు జరుగుతున్నాయి. అయితే, దీనిపై సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి. తెలుగు సినీ పరిశ్రమకు ల్యాండ్‌మార్క్‌గా ఉన్న భవనాలను తీసేయడాన్ని మెజారిటీ సభ్యులువ్యతిరేకించటం మొదలపెట్టారు. చర్చలు కొనసాగుతుండగానే చాంబర్ పాలక వర్గంలో కొందరు హౌజింగ్ సొసైటీతో చేతులు కలిపి కూల్చివేతకు అనుకూలంగా పావులు కదిపారని వార్తలు గుప్పుమన్నాయి. చాంబర్ అద్దెకు ఇచ్చిన షాపులను, బ్యాంకును ఖాళీ చేయించడం అనుమానాలను బలపరిచింది. ఏం జరుగుతుందో తెలుసుకొనే ప్రయత్నం సభ్యులు చేస్తుంటే చాంబర్ పాలక మండలి నుంచి ఎటువంటి స్పందనా రాలేదు. '30 ఏళ్ల కిందట తరలివచ్చిన సినిమా పరిశ్రమకు ఈ భవనం సంకేతం. దీన్ని కూల్చటానికి మేము ఒప్పుకోం. అవసరమైతే కోర్టుకు వెళ్తాం" అని చాంబర్ సభ్యుడొకరు చెప్పారు.

ఆఫర్‌లు ఇస్తున్నారు

నాకు 800 చదరపు అడుగుల ఆఫీసు ఉంది. రెండేళ్ల క్రితం దీనిని 20 లక్షలు వెచ్చించి పునఃనిర్మించుకున్నాను. సొసైటీ కమిటీలో ఒక సభ్యుడు వచ్చి, మీరు ఎందుకు అభివృద్ధిని ఆపుతున్నారు? మీకేం కావాలో చెప్పండి సెటిల్ చేస్తాం అన్నారు. నాలాగే ఇతరులకు కూడా ఇలాంటి ఆఫర్స్ ఇచ్చారు. కొందరు తీసుకున్నారని విన్నాను. సినీ ప్రముఖులందరూ విరాళాలు సేకరించి కట్టుకున్న భవంతులివి. నిర్మించి 30 ఏళ్లే అయ్యింది. ఎందుకు కూల్చేయాలి? అంగీకరించం.

- చాంబర్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్

భవనం సినీ పరిశ్రమకే ఉండాలి


పరిశ్రమ ఎదగడంలో భాగంగా మారిన భవంతులను కూలగొడతామంటే బాధగా ఉంది. మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదు. ఈ రోజు ఫిల్మ్ నగర్ అంటే హైదరాబాద్‌కే ఐకాన్. సినీ పరిశ్రమకు కేంద్ర బిందువు. అక్కడ జరిగే ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో సినీ పరిశ్రమను భాగస్వామ్యం చేయాలి. సీఎం రేవంత్ హైదరాబాద్‌ను వినోద రంగానికిప్రపంచంలోనే కేంద్ర స్థానంగా మారుస్తామంటున్నారు. అలాంటప్పుడు ఇక్కడ ఎలాంటి భవంతులు కట్టినా అది తెలుగు పరిశ్రమకు ప్రతిష్టను తెచ్చేదిగా ఉండాలి. దానిలో పరిశ్రమ సంబంధిత కార్యక్రమాలు మాత్రమే నిర్వహించుకొనేలా ఉండాలి

- డి.సురేష్‌బాబు, ప్రముఖ నిర్మాత

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

జటాధరుడికి జో లాలి



సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రధారులుగా దర్శకద్వయం వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ తెరకెక్కించిన సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సంస్థలు సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేశ్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్ నిర్మించారు. నవంబరు 7న తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇటీవలె విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన లభించింది. తాజాగా మేకర్స్ 'జో లాలి జో...' అంటూ సాగే పాటను విడుదల చేశారు. శ్రీమాన్ కీర్తి సాహిత్యానికి రాజీవ్ రాజ్ అద్భుతమైన స్వరాలు సమకూర్చారు. పావని వాసా, రాజీవ్ రాజ్ మైమరిపించేలా ఆలపించారు.



శరవేగంగా చిత్రీకరణ

వరుణ్ తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ ఓ హారర్ కామెడీ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న విషయం తెలిసిందే. 'వీటీ15' అనేది వర్కింగ్ టైటిల్. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. వరుణ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. వరుణ్ తేజ్, ప్రధాన తారాగణం పాల్గొంటున్న ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. 'వరుణ్ కెరీర్‌లోనే ఈ సినిమా ప్రత్యేకంగా ఉండబోతోంది. 'తొలిప్రేమ' తర్వాత వరుణ్- తమన్ కాంబినేషన్‌లో మరోసారి అదరగొట్టే ఆల్బమ్ రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఆసక్తికర అప్డేట్స్ త్వరలో ఇవ్వబోతున్నాం' అని మేకర్స్ తెలిపారు.



రష్మికకు అవార్డు ఖాయం

అల్లు అరవింద్

'ఈ 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రం కథను రాహుల్ నాలుగేళ్ల క్రితం చెప్పాడు. 'ఆహా'కు వెబ్ సిరీస్ చేయాలనే ప్లాన్‌లో ఉన్నాడు. కానీ, ఇలాంటి మంచి కథతో సినిమా చేస్తేనే బాగుంటుందని అనిపించింది. ఈ కథలో హీరోయిన్ క్యారెక్టర్ చాలా ఇంటెన్స్‌గా ఉంటుంది. అలాంటి పాత్రకు రష్మిక మాత్రమే న్యాయం చేయగలదు అని అనిపించింది. తను నాకు కూతురు లాంటిది. ఈ సినిమాలో నటనకు గాను రష్మికకు ఉత్తమ నటి అవార్డు రావడం ఖాయం' అని అన్నారు నిర్మాత అల్లు అరవింద్. రష్మిక మందన్న లీడ్ రోల్‌లో రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'. దీక్షిత్ శెట్టి కథానాయకుడు. గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బేనర్లపై అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మించారు. నవంబరు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన వేడుకలో ట్రైలర్‌ని విడుదల చేశారు. రష్మిక మాట్లాడుతూ 'ఈ చిత్రం కథ విన్నప్పుడు ఇప్పటివరకూ ఇలాంటి ప్రేమ కథని మనం చూడలేదనిపించింది. మనందరి జీవితాల్లో ఇలాంటివి జరుగుతాయి కదా అని అనిపించింది. ఇందులో భూమా అనే పాత్రలో నటించాను. నా కెరీర్‌లో సరైన సమయంలో సరైన ఎంపిక ఈ ప్రాజెక్టు' అని అన్నారు. రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ 'నేను విద్యార్థిగా హాస్టల్‌లో ఉండే రోజుల్లో అనుకున్న కథ ఇది. ట్రైలర్‌లో చూపించినట్లే సినిమా ఆద్యంతం మనసును కదిలించే భావోద్వేగాలతో ఉంటుంది. ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ 'రష్మిక లేకుంటే 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమానే లేదు. దీక్షిత్ మాకు దొరికిన గొప్ప నటుడు. ఈ చిత్రం తర్వాత ఆయన టాలీవుడ్‌లో మరో పదేళ్లు వరుసగా సినిమాలు చేస్తారు' అని అన్నారు.


గుర్తుండిపోయే విజయం

ప్రదీప్ రంగనాథన్

"డ్యూడ్ సినిమా వంద కోట్ల వసూళ్లను అధిగమించింది. ప్రేక్షకుల ఆదరణ లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు. గుర్తుండిపోయేలా అద్భుత విజయాన్ని అందించిన ఆడియన్స్‌కు కృతజ్ఞతలు. హౌస్‌ఫుల్ కలెక్షన్లతో సినిమా దూసుకుపోతోంది' అని అన్నారు హీరో ప్రదీప్ రంగనాథన్. ఆయన కథానాయకుడిగా, మమిత బైజు కథానాయికగా కీర్తీశ్వరన్ తెరకెక్కించిన చిత్రమిది. మైత్రీ మూవీ మేకర్స్ బేనర్‌పై వై. రవిశంకర్, నవీన్ యెర్నేని నిర్మించారు. ఇటీవలె సినిమా విడుదలై ప్రేక్షకాదరణతో థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న సందర్భంగా చిత్రబృందం విజయోత్సవ వేడుకను నిర్వహించింది. చిత్ర దర్శకుడు కీర్తీశ్వరన్ మాట్లాడుతూ 'నా తొలి చిత్రం మైత్రీ బేనర్‌లో భారీ విజయాన్ని అందుకొన్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఇంత గొప్పగా ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని అన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ 'మా సినిమాకు తెలుగుతో పాటు తమిళంలోనూ అద్భుతమైన ఆదరణ దక్కుతోంది. మా సంస్థలో పరిచయమైన భరత్ కమ్మ, నితీష్ రానా, బుచ్చిబాబు సానా పెద్ద దర్శకులుగా ఎదిగారు. ఇప్పుడు అదే కేటగిరీలో కీర్తీశ్వరన్ చేరినందుకు ఆనందంగా ఉంది' అని అన్నారు.



బాలీవుడ్ హాస్యనటుడు సతీశ్ షా కన్నుమూత



బాలీవుడ్ వెండితెరపై హాస్యనటుడిగా తనదైన ముద్ర వేసిన సతీశ్ షా(74) శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు. కొన్నాళ్లుగా ఆయన మూత్రపిండాలకు సంబంధించిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఇటీవలే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. అయినా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ముంబైలోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు సతీశ్ రవిలాల్ షా. 1951లో ముంబైలో జన్మించారు. పుణేలోని ప్రతిష్ఠాత్మక ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో నటనలో శిక్షణ తీసుకున్నారు. హిందీ సినిమా చరిత్రలో అత్యుత్తమ హాస్య చిత్రాల్లో ఒకటిగా భావించే 'జానే భీ దో యారో' చిత్రంలో అవినీతిపరుడైన మున్సిపల్ కమీషనర్ డి మెల్లో పాత్రలో సతీశ్ నటన చిరస్మరణీయంగా నిలిచింది. అలాగే బాలీవుడ్ బ్లాక్‌బస్టర్స్ 'దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే, హమ్ ఆప్ కె హై కౌన్, మై హూనా, కల్ హో నా హో' లాంటి చిత్రాల్లో ఆయన సహాయ పాత్రల్లో అలరించారు. టీవీ రంగంలో సతీశ్ షా ప్రతిభను నిరూపించిన తొలి కార్యక్రమం 'యే జో హై జిందగీ'. ఈ హాస్య ధారావాహికలో 55 ఎపిసోడ్లలో 55 విభిన్న పాత్రలను పోషించి అరుదైన ఘనతను షా సాధించారు. 'సారాభాయ్ వర్సెస్ సారాభాయ్' షోలో అత్తాకోడళ్ల మధ్య తగవులు పెట్టే ఇంద్రవదన్ సారాభాయ్ పాత్రతో ఆయన బుల్లితెర ప్రేక్షకులకు చేరువయ్యారు. ఐదు దశాబ్దాల పాటు సాగిన ఆయన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో 200కు పైగా సినిమాలు, పలు టీవీ సీరియల్స్‌లో నటించి ప్రేక్షకులను అలరించారు. 1982లో ఆయన ఫ్యాషన్ డిజైనర్ మధు షాను వివాహం చేసుకున్నారు.

భావోద్వేగ ప్రేమ గాథ



మిన్హాజ్ రుమి, యష్నా ముత్తులూరి ప్రధాన పాత్రధారులుగా అఖిల్ రాజ్ తెరకెక్కిస్తోన్న ప్రేమ కథా చిత్రం 'దేవ్-పారు'. ఏకే ప్రొడక్షన్స్ బేనర్‌పై అఖిల్ రాజు దర్శకత్వంలో లోడీ ఫాహద్ అలీఖాన్ నిర్మిస్తున్నారు. శనివారం నిర్వహించిన కారక్రమంలో 'నా ప్రాణమంతా..' అంటూ సాగే ప్రేమ గీతాన్ని దర్శకుడు కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. ఈ గీతానికి ఓషో వెంకట్ స్వరాలందించగా, కాలభైరవ ఆలపించారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఇది ఒక భావోద్వేగ ప్రేమ గాథ. యువతను బాగా ఆకట్టుకుంటుంది. మిన్హాజ్ అద్భుతంగా నటించాడు' అని చెప్పారు. మిన్హాజ్ రోమి మాట్లాడుతూ ' ఈ సినిమాలో ప్రేమ కథతో పాటు భావోద్వేగ సన్నివేశాలు, హాస్యం, వినోదం వంటి అన్ని హంగులూ ఉన్నాయి' అని అన్నారు. నిర్మాత అలీఖాన్ మాట్లాడుతూ 'కొత్త వారికి అవకాశం ఇవ్వాలనే తపన ఈ చిత్రంతో నెరవేరింది' అని పేర్కొన్నారు.

రద్దీ ప్రమాదాలను నియంత్రించాలి

● వార్ రూంని సందర్శించిన డీఆర్ఎం సుధేష్ణ సేన్



సిబ్బందితో మాట్లాడుతున్న డీఆర్ఎం సుధేష్ణ సేన్

గుంటూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజనల్ ఆఫీసులో ఉన్న వార్ రూంని డీఆర్ఎం సుధేష్ణ సేన్ తొలి సారిగా శనివారం సందర్శించారు. ఏడీఆర్ఎం రమేష్‌కుమార్‌తో కలిసి వార్ రూంకి వెళ్లిన ఆమె అక్కడి కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రస్తుత పండగల సెలవుల రద్దీ నేపథ్యం లో రైల్వే స్టేషన్లకు అధిక సంఖ్యలో ప్రయాణికులు వచ్చే అవకాశం ఉన్నందున వార్ రూం నుంచి.. సిబ్బంది సీసీ టీవీల ద్వారా పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు పంపుతున్న సూచనలు, ఆదేశాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది 24 గంటలూ సీసీ టీవీ స్ర్కీన్‌ల ముందుండి పరిశీలిస్తుండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రద్దీ కారణంగా ఎలాంటి ప్రమాదాలు జరక్కూడదని స్పష్టం చేశారు.

ఏఎన్‌యూ దూరవిద్య పరీక్ష ఫలితాలు విడుదల



పరీక్ష ఫలితాలు విడుదల చేస్తున్న సీడీఈ డీన్ వి.వెంకటేశ్వర్లు

ఏఎన్‌యూ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఏఎన్‌యూ దూరవిద్య కేంద్రం ఈ ఏడాది జూలై, ఆగస్టులో నిర్వహించిన ఎంకామ్, ఎంహెచ్‌ఆర్ఎం ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగో సెమిస్టర్, ఎంఏ జర్నలిజం ప్రథమ, ద్వితీయ, నాలుగో సెమిస్టర్లు, ఎంఎల్ఐసీ ప్రథమ, ద్వితీయ సెమిస్టర్ల పరీక్ష ఫలితాలను దూర విద్య సంచాలకులు ఆచార్య వీ వెంకటేశ్వర్లు శనివారం విడుదల చేశారు. విద్యార్థులు రీ-వాల్యుయేషన్‌కు వచ్చే నెల 7లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఒక్కో పేపర్‌కు రూ.960 చెల్లించాలని చెప్పారు. పరీక్ష ఫలితాలను anucde.info వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.


నిత్యాన్నదాన పథకానికి విరాళం



విరాళం అందిస్తున్న పెనుమాక వాసులు

తాడేపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి శ్రీలక్ష్మి నరసింహస్వామి నిత్యాన్నదాన పథకానికి భక్తులు విశేషంగా విరాళాలు అందిస్తున్నారు. తాడేపల్లి మండలం పెనుమాక గ్రామానికి చెందిన కళ్లం శివారెడ్డి తన మనుమడు లోకోరెడ్డి సాయిరాణా ప్రతాప్‌రెడ్డి పేరుమీదుగా రూ.1,01,116లు, మనుమరాలు పోలిరెడ్డి మన్వితరెడ్డి పేరుమీదుగా మరో రూ.1,01,116 నిత్యాన్న ప్రసాదానికి శనివారం విరాళంగా సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ సహాయ కమిషనర్ భక్తుల సేవా భావాన్ని ప్రశంసిస్తూ ఇలాంటి దాతృత్వం.. ఇతర భక్తులకు స్ఫూర్తిదాయకమన్నారు.

ప్రకాశం బ్యారేజీకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో



ప్రకాశం బ్యారేజ దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

తాడేపల్లి టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా నది వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టుతో పాటు బ్యారేజి ఎగువన ఉన్న మున్నేరు, వెలగలేరు, కీసర తదితర ప్రధాన వాగుల నుండి 84,494 క్యూసెక్కుల వరద నీరు శనివారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. రిజర్వాయర్‌లో 11.3 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా దిగు వకు 83,983 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తూ ర్పు డెల్టా కాలువకు 511 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, పశ్చిమ డెల్టాకు, గుంటూరు చానల్‌కు నీటి విడుదల నిలిపివేశారు.

సాగర్ నీటి నిల్వ 305.62 టీఎంసీలు

విజయపురిసౌత్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): సాగర్ జలాశయం నీటిమట్టం శనివారం నాటికి 587.20 అడుగులు ఉంది. ఇది 305.62 టీఎంసీలకు సమానం. ఎడమ కాలువ ద్వారా 2,878, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 29,232, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800, ఎల్ఎల్‌సీ ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లో 34,204 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 34,204 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

సత్రశాలలో 1.0752 ఎంయూల విద్యుదుత్పత్తి

రెంటచింతల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని కృష్ణా నదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన రెండు యూనిట్ల ద్వారా శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 1.0752 ఎంయూల విద్యుదుత్పత్తి జరిగినట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజు చెప్పారు. ప్రాజెక్టుకు చెందిన 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 2 గేట్లు 1.50 మీటర్లు, 1 గేట్‌ను మీటర్ మేర ఎత్తి పులిచింతలకు 18,406 క్యూసెక్కులు,టేల్‌రేస్ చానల్ ద్వారా 8,683 క్యూసెక్కులు మొత్తంగా 27,089 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నామన్నారు. ఎగువన సాగర్, ఎత్తిపోతల జలపాతం, హాలియా వాగుల నుంచి 27,527 క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. రిజార్వాయర్‌లో 75.50 మీటర్ల మేర నీరుండగా ఈ నీరు 7.080 టీఎంసీలకు సమానమన్నారు.

పులిచింతల నీటి నిల్వ 44.43 టీఎంసీలు

అచ్చంపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో శనివారం 44.43 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 12,674 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా నాలుగు వందలు, మొత్తం 17వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయంలో అద్భుత ఫలితాలు

రైతు సాధికార సంస్థ వైస్ చైర్మన్ విజయ్ కుమార్



ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తున్న గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ సస్టయినబిలిటీ బృందం

గుంటూరు సిటీ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య రైతు సాధికార సంస్థ చేపడుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు అద్భుత ఫలితాలను అందిస్తున్నాయని సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ సస్టయినబిలిటీ బృందం గుంటూరు జిల్లాను సందర్శించింది. ఈ బృందంలో చైర్‌పర్సన్ ఆండ్రే హాఫ్‌మాన్, రొజాలీ హాఫ్ మాన్, సీఈఓ పవన్ సుఖ్‌దేవ్, గ్లోబల్ అలయన్స్ ఫర్ ఏ సస్టయినబుల్ ప్లానెట్ సెక్రటరీ జనరల్ సత్య ఎస్.త్రిపాఠి ఉన్నారు. బృందం దుగ్గిరాల మండలం పెద్దపాలెం గ్రామంలోని పాడిబండ కృష్ణప్రసాద్ వరి కాంపాక్ట్ బ్లాకును సందర్శించింది. ప్రకృతి వ్యవసాయ పొలాలు, రసాయన వ్యవసాయ పొలాలను పోల్చి పరిశీలించింది. ప్రకృతి వ్యవసాయంలో రైజోషీత్ 95 సెం.మీగా, రసాయన పొలాల్లో 70 సెం.మీగా నమోదయింది. ప్రకృతి వ్యవసాయ బ్రిక్స్ విలువలు 18, రసాయన రైతుల పొలాల్లో 5 ఉండగా గమనించారు. ప్రకృతి పొలాల్లో టిల్లర్స్ సంఖ్య 45, రసాయన పొలాలలో 17 మాత్రమే గమనించారు. ఈ ఫలితాలు ప్రకృతి విధానాల ప్రభావాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని విజయ్‌కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతక్కి గ్రామంలో 2016లో నలుగురు రైతులతో ప్రారంభమైన ప్రకృతి వ్యవసాయం.. 92 శాతం మంది రైతులు అవలంబిస్తున్నారని తెలిపారు. బృంద సభ్యులు రైతు శ్రీనివాస్‌రెడ్డి అరటి, పసుపు పంటల ను, అలాగే రామలింగారెడ్డి సాగు చేస్తున్న పసుపు, మొక్కజొన్న, పిల్లి పెసర ఏ-గ్రేడ్ మోడల్‌ను పరిశీలించారు. రైతుల అనుభవాలను తెలుసుకున్నారు. గ్రామంలోని పద్మశ్రీ మహిళా సంఘ సమావేశంలో మహిళల పాత్రను బృందం ప్రత్యేకంగా ప్రశంసించింది. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి, థీమాటిక్ లీడ్స్ చంద్రశేఖర్, వాణిశ్రీ, స్థానిక రైతులు, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

స్టాలిన్‌బాబు ఉద్యమ స్ఫూర్తి.. నేటి తరానికి ఆదర్శం

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరరావు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): కార్మికులు, ఉద్యోగులు, రైతుల సమస్యల పరిష్కారానికి బొప్పూడి స్టాలిన్‌బాబు చేసిన పోరాటాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరరావు అన్నారు. శనివారం బొప్పూడి స్టాలిన్‌బాబు పార్థివదేహానికి పార్టీ నాయకులతో కలిసి ఆయన ఘనంగా నివాళులర్పించారు.



స్టాలిన్ బాబు పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న గుజ్జుల ఈశ్వరయ్య, ముప్పాళ్ల నాగేశ్వరరావు

అనంతరం ఈశ్వరయ్య మాట్లాడుతూ జీవితాంతం ప్రజల కోసం కష్టపడ్డ వ్యక్తి స్టాలిన్‌బాబు అని కొనియాడారు. ఆయన క్రమశిక్షణ, నేటి కమ్యూనిస్టు కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ స్టాలిన్ పేద ప్రజల హక్కుల సాధనకు పోరాడి వారి నమ్మకాన్ని సంపాదించారని గుర్తుచేసుకున్నారు. ఆయన చూపిన మార్గం మాకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ స్టాలిన్ ఆశయాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సీపీఐ నాయకులు కోట మాల్యాద్రి, ఆకిటి అరుణ్‌కుమార్, రావుల అంజిబాబు, పచ్చల శివాజీ, జి.సురేష్‌బాబు, రాజేంద్ర, సంతోష్, వల్లూరు తాండవకృష్ణ తదితరులు స్టాలిన్‌బాబుకు ఘనంగా నివాళుర్పించి, ఆయన సేవలను కొనియాడారు.

హోరాహోరీగా రాష్ట్రస్థాయి స్నూకర్ పోటీలు



స్నూకర్ పోటీల్లో తలపడుతున్న ఎల్వీఆర్ క్లబ్ క్రీడాకారుడు షేక్ అన్వర్

గుంటూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎల్వీఆర్ అండ్ సన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏపీ స్టేట్ బిలియర్డ్స్ అండ్ స్నూకర్ ర్యాంకింగ్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. మూడో రోజు స్నూకర్ పోటీల్లో వేస్క అన్వర్, రఫాయత్, వి. సుశీల్ కుమార్, ప్రశాంత్, నిశాంత్ ముందంజలో ఉన్నట్లు నిర్వాహక కార్యదర్శి పులివర్తి వెంకటేశ్వరరావు(అజార్) తెలిపారు. వచ్చే నెల 3 వరకు పోటీలు జరుగుతాయని చెప్పారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు అన్ని సదుపాయాలు కల్పించామన్నారు.

స్నూకర్ ఫలితాలు

ఎండి రోషన్, షేక్ అల్తాఫ్‌పై 3-0 స్కోర్‌తో, లక్ష్మణ్, సయ్యద్ అబ్దుల్లా పై 3-0 స్కోర్‌తో, ముస్తఫా, పి.వాసుపై 3-0 స్కోర్‌తో, అవినాష్, పి.వెంకటేశ్వరరావుపై 3-0 స్కోర్‌తో, సయ్యద్ రిజ్వాన్, చంద్రకాంత్‌పై 3-0 స్కోర్‌తో, ప్రభు కిషోర్, ఎన్.వెంకటేశ్వర్ రెడ్డిపై 3-1 స్కోర్‌తో, డి.బాబురావు, ఫన్నీపై 3-2 స్కోర్‌తో, ఎస్‌కే ఆసిఫ్, సయ్యద్ రియాజ్‌పై 3-1 స్కోర్‌తో, జి.వంశీకృష్ణ, ఎస్.బాలాజీపై 3- 2 స్కోర్‌తో, డి.వంశీకృష్ణ, క్రాంతికుమార్‌పై 3-2 స్కోర్‌తో, శ్రీజన్‌బాబు, వేస్కతాజుద్దీన్‌పై 3-0 స్కోరుతో గెలుపొందినట్లు తెలిపారు. జాఫర్ హుస్సేన్, జస్వంత్‌పై 3-1 స్కోర్‌తో, అనంత్, వి.హ ర్షపై 3-0 స్కోర్‌తో, జి.ప్రశాంత్ ఎన్ దీపక్‌పై 3-0 స్కోర్‌తో, నిశాంత్, ప్రతాప్‌పై 3-0 స్కోర్‌తో, వి.సుశీల్‌కుమార్, డి.నాగే శ్వరావుపై 3-0 స్కోర్‌తో, వేస్క అన్వర్, టి.రాజేష్‌పై 3-2 స్కోర్‌తో, భాను, పీఎస్సీ రాహుల్ పై 3-2, రఫాయత్, సతీష్ పై 3-0 స్కోర్‌తో గెలుపొందారని పులివర్తి వెంకటేశ్వరరావు తెలిపారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి అనగాని

రేపల్లె, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మొంథా తుపానుగా మారడంతో అధికారులు ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. ఈదురు గాలులతో కూడిన వర్షాలు సంభవిస్తే కొంత మేర ఇబ్బంది కలుగుతుందని.. అధికారులు ముందస్తుగానే ఆయా ప్రాంతాల్లో అత్యవసర సేవలు అందించే విధంగా ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని ప్రకటించారు. అతి భారీవర్షాలు పడితే లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావస కేంద్రాలను కూడా సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతిజిల్లాల్లో వర్షాలు పడే పరిస్థితి నెలకొందని ఆయాప్రాంత అధికారులు అన్ని శాఖల సమన్వయంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ చర్యలు తీసుకోవాలని సూచించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పోటీ

సత్తెనపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో ఉన్న జనసేన రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తుందని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం సత్తెనపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో జనసేన ప్రజా సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో జన సైనికులు కూటమి ప్రభుత్వానికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. జన సైనికులకు పదవులు ముఖ్యం కాదని, ప్రజలు ముఖ్యమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన కార్యకర్తలు కూడా వివిధ పదవుల్లో పోటీ చేసేందుకు ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. ఆయనతో పాటు శిరిగిరి శ్రీనివాసరావు, తవిటి భవన్నారాయణ ఉన్నారు.

27, 28 తేదీల్లో ఐఈఆర్‌పీ టీచర్ల సర్టిఫికెట్ల పరిశీలన

గుంటూరు(విద్య), అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఐఈఆర్‌పీ(ప్రత్యేక అవసరాల విద్య) టీచర్లకు ఈ నెల 27, 28 తేదీల్లో సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహించనున్నట్లు డీఈవో సీవీ రేణుక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు, బాపట్ల జిల్లాల వారికి 27న, 28న పల్నాడు జిల్లా అభ్యర్థులు హాజరుకావాలని సూచించారు. ఇతర వివరాలకు www.deognt.blogspot.com వెబ్‌సైట్‌లో చూడాలని సూచించారు.

ముంచుకొస్తోన్న.. మొంథా

(5వ పేజీ తరువాయి)

చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఏర్పాట్లపై కలెక్టర్లు సమీక్షిస్తున్నారు.

దిగుబడుల వేళ ముంపు

ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభంలో వర్షాలు ముఖం చాటేశాయి. మేలో ఎక్కువగా వర్షాలు కురిశాయి. ఆ తర్వాత సుమారు రెండు నెలల పాటు ముఖం చాటేశాయి. ఆగస్టు నుంచి మళ్లీ వర్షాలు కురుస్తున్నాయి. ఒకే రోజున 220 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయి. గత ఏడాది కూడా ఇలానే ఆగస్టు, సెప్టెంబరులో భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ సంవత్సరం కొంచెం ఆలస్యంగా ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుని రైతులు చేపట్టారు. దీంతో వరి, పత్తి తదితర పంటలు ఇంకా కోతలు చాలా చోట్ల మొదలుకాలేదు. నవంబరు మొదటి వారం తర్వాత కోతలు ఊపందుకుంటాయని అధికారులు భావిస్తూ అందుకు అనుగుణంగా ధాన్యం సేకరణ, పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. బాపట్ల జిల్లాలో 2,30,000 ఎకరాల్లో వరి సాగవగా 50 శాతం కోతలకు సిద్ధంగా ఉంది. గుంటూరు జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా పంటలు కోత దశలో ఉన్నాయి. పల్నాడు జిల్లాలో అత్యధికంగా పత్తి సాగవగా కోత దశకు చేరింది. కంది పంట కూడా వర్షాలకు ఉరకెత్తుతోంది. పత్తి, కంది, వరి పంటలకు వర్షాలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. చేలల్లో పెద్దఎత్తున వర్షపు నీరు చేరి పూత, పిందె తడిసిపోయాయి. రెండు నెలల వయస్సులో ఉన్న మిర్చి మొక్కలు నీటిలో కుళ్లిపోతున్నాయి. ఎక్కువ రోజులు మొక్క నీటిలో ఉండటంతో తెగుళ్ల సోకుతున్నాయి. శుక్రవారం సాయంత్రానికి వర్షాలు తగ్గుముఖం పట్టగా శనివారం కొన్ని ప్రాంతాల్లో ఎండ వచ్చింది. దీంతో రైతాంగం కొంతమేర ఊపిరి పీల్చుకుంది. ఎలాగోలా సస్యరక్షణ చర్యలు చేపట్టి కోతలు మొదలు పెడదామనుకుంటున్న తరుణంలో మొంథా తుపాను హెచ్చరికలతో రైతులు తల్లడిల్లిపోతున్నారు. అధికవర్షపాతం నమోదైతే డ్రెయిన్లు, పంట కాల్వల్లో నుంచి నీరు పొంగి పొలాల్లో ప్రవహించి రోజుల తరబడి నిలబడిపోయే ప్రమాదం ఉన్నది. ఇప్పటికే పెట్టుబడులు ఖర్చులు కూడా రాని విధంగా పలు దఫాలుగా వర్షాలు తమను కుదేలు చేశాయని, రాబోయే నాలుగు రోజులు భారీ వర్షాలు నమోదైతే పంటలు ఏమీ మిగలవనే ఆవేదనను రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

యూరియా బస్తా రూ.450

(5వ పేజీ తరువాయి)

విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచిపోయి పత్తి, మిరప, కంది పంటలు ఉరకెత్తి ఎండిపోతున్నాయి. అయా పంటలను కాపాడుకునేందుకు పొలంలో నిలిచిన నీరు బయటకు పంపి.. యూరియా పంటకు వినియోగించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు యూరియా కొనుగోలు చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాలకు యూరియా సరఫరాను వారం రోజులుగా నిలిపివేశారు. అక్కడక్కడా కొన్ని సొసైటీల్లో మాత్రమే యూరియా నిల్వలు ఉన్నాయి. అధిక వర్షాల వల్ల యూరియాకు డిమాండ్ ఏర్పడడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. కొందరు వ్యాపారులు అధిక ధరకు యూరియాను విక్రయిస్తున్నారు. ప్రభుత్వం యూరియా బస్తా ధర రూ.266.65గా నిర్ణయించింది. అయితే కొన్ని మండలాల్లో బస్తా రూ.420 నుంచి రూ 450 వరకు విక్రయిస్తున్నారు. అధిక ధరలను నియంత్రించడంలో వ్యవసాయ అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నెలాఖరు వరకు కష్టం..

కొన్ని సొసైటీలకు సరఫరా చేసే ఎరువులు రాజకీయ అండదండలు ఉన్న రైతులకే అందుతున్నాయన్న విమర్శలున్నాయి. సొసైటీల కంటే ఆర్ఎస్‌కేల ద్వారా ఎరువులు విక్రయిస్తే అందరికి న్యాయం జరుగుతుందని రైతులు చెబుతున్నారు. ఈ నెలాఖరు వరకు రైతు సేవా కేంద్రాలకు యూరియా సరఫరా చేసే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ-క్రాప్ బుకింగ్ ఈ నెలాఖరుకు పూర్తి చేయాలి. దీంతో ఆర్ఎస్‌కేలకు ఎరువులను సరఫరా చేస్తే పంట నమోదు పూర్తి కాదన్న వాదనను వ్యవసాయశాఖ అధికారులు వినిపిస్తున్నారు. అప్పటి వరకు రైతులు ప్రైవేట్ వ్యాపారులపైనే ఎరువుల కోసం ఆధారపడాల్సి ఉంది. దీనిపై వ్యవసాయ శాఖ జేడీని వివరణ కోరగా అధిక ధరకు యూరియా విక్రయిస్తే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అధిక రేట్లకు ఎరువులు విక్రయించిన ఆరు షాపులపై కేసులు నమోదు చేశామన్నారు. ఎక్కడైనా అధిక రేటుకు ఎరువులు విక్రయిస్తే సమీప వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు. యూరియా నిల్వలు జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని చెప్పారు.

నీటి సంఘాలకు.. జీఎస్టీ బాదుడు!

(5వ పేజీ తరువాయి)

సదరు నీటి సంఘాల సభ్యులు వాపోతున్నారు. తాము కాంట్రాక్టర్లం కాదని, జీఎస్టీని రద్దు చేయాలని.. బిల్లుల నుంచి మినహాయించరాదని వారు కోరుతున్నారు. మినహాయించిన జీఎస్టీని ఇన్‌పుట్ బిల్లులు దాఖలు చేస్తే తిరిగి చెల్లించే అవకాశం ఉంటుందని జలవనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే కాలువల మరమ్మతులకు ఇన్‌పుట్ బిల్లులు ఎలా ఉంటాయని నీటి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. మొత్తం మీద జీఎస్టీ కొత నీటి సంఘాలకు మింగుడుపడనిదిగా ఉంది. ప్రభుత్వం జీఎస్టీ విషయంలో పునరాలోచన చేయాలని నీటి సంఘాలు కోరుతున్నాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.75 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	135, 144, 155
చికెన్ విత్ స్కిన్(కిలో)	260.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	270.00

పల్నాడు వార్తలు

మాచర్ల • గురజాల • సత్తెనపల్లి • పెదకూరపాడు

భారీ వర్షాలకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

గురజాలటౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా మండల రెవెన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ దుర్గేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో సమాచార సేకరణకు సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే 9849642311, 81436 96845లకు సమాచారం అందించాలన్నారు.

సచివాలయ సిబ్బందికి డ్యూటీలు

మాచవరం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఈనెల 27వ తేదీ నుంచి రానున్న తుపాన్ సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా మండలపరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో విరంజీవి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయాల్లో కమాండ్ కంట్రోల్ టర్న్ డ్యూటీలు సిబ్బందికి వేయాలని తెలియజేశారు. డ్యూటీల్లో ఎవరైనా అశ్రద్ధ వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సత్తెనపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా ఈనెల 26 నుంచి 29 వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ చక్రవర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నాలుగు రోజులు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో పల్నాడు జిల్లాను ఆరంజ్ జోన్‌లో వాతావరణ శాఖ ప్రకటించిందన్నారు. సత్తెనపల్లి పట్టణ, మండల పరిధిలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. వివరాలకు 9618771624 నెంబరులో సంప్రదించాలన్నారు.

అమరావతి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): మొంథా తుపాన్ ప్రభావంతో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండలపరిధి గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ దానియేలు కోరారు. శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కలెక్టర్ ఆదేశాల మేరకు నదిలో చేపల వేటకు వెళ్లవద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని తెలిపారు. ఏదైనా ముఖ్యమైన అవసరం ఉంటే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రావద్దని తెలియజేశారు. గ్రామస్థాయి అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

దాచేపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారులు ఆదివారం కూడా తమ బకాయిలను చెల్లించ వచ్చని దాచేపల్లి విద్యుత్‌శాఖ డీఈఈ వీరేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్పటి లాగానే గ్రామాల్లోని విద్యుత్ కార్యాలయాల వద్ద బిల్లలు చెల్లించుకునే సిబ్బంది అందుబాటులో ఉంటారని, వినియోగదారులు బకాయిలు చెల్లించుకోవచ్చని వివరించారు.

అబద్ధాల కోరు జగన్‌రెడ్డి

ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారునాయక్


ధారునాయక్

విజయపురిసౌత్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుంటే జగన్‌రెడ్డి ఓర్వలేక అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ విశాఖకు గూగుల్ రావడం జగన్‌రెడ్డికి మింగుడు పడటం లేదన్నారు. గూగుల్ వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందని ముందుగా ప్రచారం చేసి వైసీపీపై ప్రజల్లో వ్యతిరేకత రావడంతో తన వల్లే గూగుల్ వచ్చిందని జగన్‌రెడ్డి చెప్పడం విడ్డూరమని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో పేదలకు కల్తీ మద్యాన్ని కూడా మిగల్చకుండా కల్తీ చేశారని, వైసీపీ నేతలతో అంటకాగిన టీడీపీ నేతలపై కూడా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి

రెంటచింతల, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విధిగా ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని ఎంఈవో-2 శివనాగేశ్వరరావు కోరారు. వీరి కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రాలను 30వ తేదీ వరకు కొనసాగిస్తామన్నారు.

నేడు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

మాచర్ల రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి అన్నారు.

జీవాలను తొక్కించిన లారీ

రెంటచింతల, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై మిట్టగుడిపాడు వద్ద క్రాస్ రోడ్డు సమీపంలో శనివారం రాత్రి లారీ జీవాలను తొక్కించిన ఘటన జరిగింది. మిర్యాలగూడ నుంచి దాచేపల్లి సిమెంట్ ఫ్యాక్టరీకి లోడ్ నిమిత్తం వెళ్తున్న లారీ జీవాలను తొక్కించడంతో 10 జీవాలు అక్కడికక్కడే మృతి చెందగా మరో 12 జీవాలు తీవ్ర గాయాలపాలయ్యాయి. సుమారు రూ.1.50 లక్షల మేర నష్టం సంభవించింది. ఈమేరకు బాధితుడు బోయిన రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దామరచర్లకు చెందిన లారీ డ్రైవర్ శాకమూరి శ్రీను పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం.

టెట్ ఆలోచనను విరమించుకోవాలి

రెంటచింతల, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): సర్వీసులో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని యూటీఎఫ్ జిల్లా నేత డాక్టర్ చిన్నమ్మ, ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ మెంబర్ లేళ్ల శ్రీనివాసరావు కోరారు.

● కారంపూడి: స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద శనివారం శ్రీవాసవీ సేవా అన్నప్రసాద కమిటీ ప్రసాదం పంపిణీ చేశారు.

రెంటికీ చెడ్డ నాలుగో విడత స్థలాల బాధితులు

● వైసీపీ ప్రభుత్వంలో పట్టాలు ఇచ్చారు.. స్థలాలు చూపలేదు ● నేడు దరఖాస్తు చేసుకోవాలంటే లబ్ధిదారులుగా చూపుతున్న ప్రభుత్వ లెక్కలు

దాచేపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్వాహకంతో పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో హడావిడిగా ఇళ్ల స్థలాలకు చెందిన పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. పట్టాలకు సంబంధించిన స్థలాలు క్షేత్ర స్థాయిలో చూపించ లేదు. దీంతో నేటి కూటమి ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలంటే గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు పొందినట్లుగా ప్రభుత్వ రికార్డులు చూపుతున్నాయి. గత ప్రభుత్వంలో చేసిన నిర్వాహకంతో స్థలాలు చూపకుండా ఇళ్ల పట్టాలు ఇవ్వటం వాటికి సంబంధించిన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే దాచేపల్లి నగర పంచాయతీలో మాదినపాడు రోడ్డులో ఉన్న ఎర్రగుంట నామ్‌లో 1500 మందికి 2024 జనవరి 27వ తేదీన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఎర్రగుంటనామ్‌లోని సర్వే నెంబరు 807/16లో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. వీటిలో గుంతలు, పెద్దపెద్ద కంప చెట్లు విస్తరంగా పెరిగి ఉన్నాయి. ఆ సర్వే నెంబరులో ప్లాట్లు ఏర్పాటు చేయటం కాని, క్షేత్ర స్థాయిలో లబ్ధి దారులకు స్థలాలు చూపించటం గాని జరగలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక సచివాలయాల్లో ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం నుంచి అనుమతులు రావటంతో స్థానికులు దరఖాస్తు చేసుకోబోతే ఇంతకు ముందే మీకు ఇళ్ల పట్టాలు ఇచ్చియున్నారు. నూతనంగా ఇళ్ల స్థలాల దర ఖాస్తుకు మీరు అర్హులు కాదంటూ సాంకేతికంగా సమాచారం వస్తుంది. దీంతో లబ్ధిదా రులు గతంలో స్థలాలు పొందకుండా దాని పొందినట్లుగా రికార్డుల్లో చూపి స్తుంది. ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్న స్థలాలను తీసుకోవటానికి తాము అనర్హులుగా చూపించటం బాధాకరంగా ఉందని దాచేపల్లికి చెందిన అచ్చి దుర్గారావు అనే దివ్యాంగుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇటు వంటి లబ్ధిదారులు వందల సంఖ్యల్లో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరు గుతూ తమ చేతుల్లో ఉన్న పట్టాల ను చూపుతూ వీటిని ఏం చేయాలంటూ ఆవేదన చెందుతున్నారు. వైసీపీ ప్రభుత్వం ఆలోచన లేని పనుల కారణంగా నష్టాన్ని కలిగిస్తున్నాయని విమర్శలు గుప్పిస్తున్నారు.


ఇళ్ల పట్టాను చూపుతున్న అచ్చి దుర్గారావు

పులిచింతల ముంపు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి


ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్అండ్ఆర్ సెంటర్ నిర్వాసితులు

బెల్లంకొండ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పులిచింతల ప్రాజెక్టు ముంపునకు గురైన చిట్యాల ఆర్అండ్ఆర్ సెంటర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని శనివారం గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ను నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మున్నావత్ హనుమంతరావు నాయక్, మరికొంత మంది టీడీపీ నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. పులిచింతల ప్రాజెక్టు నిర్వాసితులైన న్యూ చిట్యాల ఆర్అండ్ఆర్ సెంటర్‌కు చెందిన బసలింగ గ్రామం ఏర్పడి సుమారుగా 15 సంవత్సరాలు కావస్తున్నా ఇంత వరకు దహన సంస్కారాలకు స్థలం లేదని, శ్మశాన వాటికను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. అంతేగా కుండా అటవీ ప్రాంతంలో దహన సంస్కారాలకు స్థలం కేటాయించాలి గానీ ఆ ప్రదేశానికి వెళ్లేందుకు రహదారి లేదని, వేరేక చోట బరేల్ గ్రౌండ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో చర్చించి వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో నాగమణిబాయి, నరసింహనాయక్, ప్రసాదునాయక్ ఉన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

మాచర్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్‌రెడ్డి వివాహ రిసెప్షన్ ఈనెల 27వ తేదీన వెల్దుర్తిలో నిర్వహించనున్న దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్‌ల హాజరు కానుండడంతో కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావులు ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. హెలిప్యాడ్, రిసెప్షన్ ప్రాంతాన్ని, పార్కింగ్ ఏరియాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి, గురజాల ఇన్‌చార్జి డీఎస్పీ వెంకటరమణ, మాచర్ల రూరల్ సీఐ నఫీజ్ బాషా, వెల్దుర్తి ఎస్ఐ సముందర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించటంపై హర్షం

● టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్

బెల్లంకొండ, అచ్చంపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): బెల్లంకొండ - అమరావతి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కృషి చేసి రూ.25 కోట్ల నిధులు విడుదల చేయించటంపై టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక బెల్లంకొండ పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్ని కల సమయంలో బెల్లంకొండ అమరావతి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించామని, తూతూ మంత్రంగా రోడ్డు నిర్మాణం చేపట్టారని తెలిపారు. మండలంలోని వెంకటాయపాలెం రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించటం గర్వించ దగ్గ విషయం అన్నారు. సమావేశంలో సర్పంచ్ జ్యోతి సముద్ర, మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ, పీఎస్‌కే రసూల్, డీలర్ సుభాని, ఎన్ పిచ్చయ్య, కందుల వెంకటేష్, ఉపసర్పంచ్ రజాక్, సలాం, కొండవీటి అహమ్మద్, అచ్చంపేట మండల అధ్యక్షుడు నందిగం అశోక్‌బాబు, క్రోసూరు మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు రాయపు సాంబశివుడు, గంధం కోటేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, బోడెల సాంబిరెడ్డి, నాగరాజు, ఏడుకొండలు, చంటి తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో ఎంఈవో ఖాసిం తనిఖీ


ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఎంఈవో ఖాసిం

దుర్గి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంచరగుంటలో గల మండల ప్రాథమిక పాఠశాల, కోలగట్లలోని ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం ఎంఈవో ఎండీ ఖాసిం తనిఖీ చేశారు. విద్యార్థుల ఎఫ్ఏ-2 పేపర్లను పరిశీలించారు. ఎఫ్ఏ-2 మార్కులను ఆన్‌లైన్ చేయాలని ఉపాధ్యాయులను సూచించారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఉచిత ఆధార్ క్యాంపుల ద్వారా ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ఆధార్ అప్‌డేట్ చేయించాలని, పాఠశాలల్లో బోధన నాణ్యత పెంపొందించడానికి ఉపాధ్యాయులు ఉత్సాహంగా పనిచేసి విద్యార్థుల ప్రమాణాలను పెంచాలన్నారు. తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా విద్యాబోధన ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలు విద్యార్థులందరికీ అందేలా కృషి చేయాలన్నారు.

బాలికల హాస్టల్‌లో పని చేసే ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి

● నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు

క్రోసూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గుంటూరు సమీకృత వసతిగృహాల్లో బాలికల హాస్టల్స్‌లో పని చేసే నాలుగో తరగతి ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాకర్ల పరమేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హాస్టల్స్‌లోకి బయట వారిని, ముఖ్యంగా మగవారిని ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించ కూడదన్నారు. హాస్టల్ వెల్ఫేర్ అధికారి అనుమతి లేకుండా బాలికలను బయటకు పంపకూడదని, ఒకవేళ మాట వినకుండా వెళితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. ఉద్యోగులు తమ ఫోన్‌లను పిల్లలు మాట్లాడుకోవటానికి ఇవ్వకూడదన్నారు. తాత, తండ్రి, అమ్మ, తమ్ముడు పేర్లతో ఎవరైనా వస్తే ఎట్టి పరిస్థితుల్లో మాట్లాడటానికి అనుమతి ఇవ్వకూడదని, గేటు అవతల నుంచే సమాధానం చెప్పి పంపించాలన్నారు. పిల్లలు లోపలకు రాగానే గేటుకు తాళాలు వేయాలన్నారు. హాస్టల్‌లో రిజిస్టర్లు ఉంచి పిల్లల చేత ఎప్పటికప్పుడు సంతకాలు తీసుకోవాలన్నారు. నాలుగో తరగతి ఉద్యోగులందరూ పిల్లల పట్ల శ్రద్ధగా ఉండి ఉద్యోగ నిర్వాహణలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

జిల్లా స్థాయి చెస్ పోటీలకు విద్యార్థి ఆరిఫ్


షేక్ ఆరిఫ్

క్రోసూరు, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): క్రోసూరు జై భారత్ హైస్కూల్ విద్యార్థి షేక్ ఆరిఫ్ అండర్ - 17 విభాగంలో జిల్లా స్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ టీ జయసేంద్రారెడ్డి తెలియజేశారు. తమ పాఠశాల విద్యార్థి అత్యంత ప్రతిభ చూపి జిల్లా స్థాయికి ఎంపికవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థికి గౌరవం దక్కటంపై పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి ఆరిఫ్‌ను అభినందించారు.

భక్తి శ్రద్ధలతో నాగులచవితి పూజలు


పిడుగురాళ్లలో నాగులచవితి పూజల్లో పాల్గొన్న మహిళలు

పిడుగురాళ్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నాగులచవితి పండుగను పురస్కరించుకొని స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న నాగమయ్యపుట్ట వద్ద పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

● మాచవరం: మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న పుట్టల వద్దకు వెళ్లి మహిళలు పాలు పోశారు. మాచవరం, మోర్జంపాడు, బుగ్గమల్లేశ్వర స్వామి దేవాలయం, పిల్లుట్ల, పిన్నెల్లి, వేమవరం తదితర గ్రామాల్లో పుట్టల వద్ద పూజలు నిర్వహించారు.

● కారంపూడి, వెల్దుర్తి, విజయపురిసౌత్: నాగులచవితిని భక్తి శ్రద్ధలతో అన్ని గ్రామాల్లో నిర్వహించారు. ఆయాలా పరిసర ప్రాంతాల్లో ఉన్న పుట్టల్లో భక్తులు పాలుపోసి నైవేద్యాలు సమర్పించి తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఉపవాసం ఉండి శివాలయాల్లో దీపారాధన చేశారు. భక్తులకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు.

● మాచర్ల పట్టణంలోని రింగురోడ్డు వద్ద గల పుట్టల వద్దకు భక్తులు అధికంగా చేరుకొని పూజలు జరిపారు.

● రెంటచింతల: శివాలయంలో నాగయ్యస్వామి ప్రతిమల వద్ద, గోలి వద్ద, ఆలయం సమీపంలోని పుట్ట వద్ద పాలు పోసి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

● బెల్లంకొండ: ఊరి చివర ఉన్న శివాలయంలో గల పుట్ట వద్ద దేవదాయ శాఖ అధికారి కోటిరెడ్డి ఆధ్వర్యంలో నాగులచవితి వైభవంగా నిర్వహించారు. వన్నాయపాలెం, పాపాయపాలెం, చండ్రాజుపాలెం, మాచాయపాలెం, వెంకటాయపాలెం గ్రామాల్లో చవితి వేడుకలను నిర్వహించారు.

● అమరావతి: బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో మహిళలు పుట్టవద్ద పాలుపోసి పూజలు నిర్వహించారు.

● క్రోసూరు: క్రోసూరులో సిద్ధిపాలెం ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉన్న నాగేంద్ర స్వామి పుట్టకు వందలాది మంది మహిళలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పురాతన వీరభద్ర స్వామి, మల్లికార్జున స్వామి దేవాలయాలను సందర్శించి సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

సెయింట్ జాన్స్ హైస్కూల్లో స్పెల్‌బీ కాంపిటేషన్


కాంపిటేషన్‌లో విజేతలైన విద్యార్థులు

కారంపూడి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కారంపూడిలోని సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో స్పెల్‌బీ కాంపిటేషన్‌ను శనివారం నిర్వహించారు. 5 నుంచి 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హజరైన స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ ఆనిల్‌కుమార్ పోటీలను పర్యవేక్షించారు. కాంపిటేషన్‌లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ వినోమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలి

● టీడీపీ మండల అధ్యక్షుడు అచ్చిరెడ్డి

రెంటచింతల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికలకు శ్రేణులు సిద్ధం కావాలని గ్రామాల నేతలంతా కూర్చుని చర్చించుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు సిహెచ్ అచ్చిరెడ్డి కోరారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 మే 13న నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలోని 11 గ్రామాలకు దాదాపు 8 గ్రామాల్లో భారీ ఆధిక్యత టీడీపీకి లభించిన విషయాన్ని గుర్తు చేశారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్ఠం చేయాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నేతలైన జీ.సుమంత్‌రెడ్డి, బి.రామకృష్ణ, రాయపరెడ్డి, ఎం.శౌరిరెడ్డి, ప్రభురాజ్‌యాదవ్, నస్సిరుల్లా సిద్ధయ్య తదితరులున్నారు.

రోడ్లపై ఆవులను వదల కూడదు

సత్తెనపల్లి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘపరిధిలో ఆవుల యజమానులు తమ ఆవులను రోడ్లపై వదలకూడదని మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆవులు రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తూ పిల్లలను, పెద్దలను కొమ్ములతో పొడుస్తూ గాయపరుస్తున్నారన్నారు. ఆవులను రోడ్లపై వదిలే యజమానులకు జరిమానా విధిస్తామన్నారు. ఆవులను పురపాలక సంఘం ఆధ్వర్యంలో బందెల దొడ్డికి తరలిస్తామన్నారు.

ర్యాలీని విజయవంతం చేయండి

అచ్చంపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 28వ తేదీన అచ్చంపేటలో నియోజకవర్గ స్థాయి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వైసీపీ మండల అధ్యక్షుడు విలుకా చంద్రయ్య అన్నారు. శనివారం అచ్చంపేటలో వైసీపీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. 28వ తేదీ ఉదయం 10గంటలకు స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నియోజకవర్గ స్థాయి భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా గోడ పత్రికలను ఆవిష్కరించారు.

నేడు శ్రీకారుణ్యసాయి గోసేవ వార్షికోత్సవం

పిడుగురాళ్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆక్స్‌ఫర్డ్ ప్రాంగణంలో గల శ్రీ కారుణ్య సాయి గోసేవ 13వ వార్షికోత్సవం సందర్భంగా నేడు సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గోసేవ సంఘం నిర్వాహకులు ఆళ్ళూరి వాసుదేవశర్మ తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వాసుదేవశర్మ తెలిపారు.

పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ ప్రభుత్వమే నిర్వహిస్తుంది

● మంత్రి సత్యకుమార్


మాట్లాడుతున్న ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్

పిడుగురాళ్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు మొండి గోడలు వేయడంకు పరిమితమవడానికి జగన్ నిర్వాకమే కారణమని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. అమరావతిలో మెడికల్ కళాశాలలు, పీపీపీ విధానంపై విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పది మెడికల్ కళాశాలల నిర్మాణానికి 4,955 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉండగా జగన్ నాలుగేళ్లలో 631.77 లక్షలు మాత్రమే ఖర్చు చేశారన్నారు. పీపీపీ విధానంలోకి వెళ్లేందుకు జగన్ నిర్వాకమే కారణమని సత్యకుమార్ గుర్తు చేశారు. ఆదేవిధంగా పల్నాడు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న మెడికల్ కళాశాల పీపీపీ విధానంలోకి రాదని, వచ్చే ఏడాది ప్రభుత్వమే మెడికల్ కళాశాల నిర్వహిస్తుందన్నారు. ఇప్పటికే 50 శాతం లోపే నిర్మాణాలు పూర్తయ్యాయని మంత్రి సత్యకుమార్ తెలిపారు. పిడుగురాళ్ల మెడికల్ కళాశాలకు కేంద్రమే సహకారం అందిస్తుందని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు.

లారీని ఢీకొట్టిన బస్సు.. ప్రయాణికులకు గాయాలు


లారీని ఢీకొనటంతో దెబ్బతిన్న తెలంగాణా ఆర్టీసీ బస్సు ముందు భాగం

దాచేపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): వేగంగా ప్రయాణం చేస్తున్న బస్సు ముందుగా వెళ్తున్న లారీని ఢీకొనటంతో బస్సు ముందు భాగం దెబ్బతినటంతో పాటు బస్సులో ప్రయాణం చేస్తున్న కొందరు గాయాలపాలైన ఘటన శనివారం దాచేపల్లి మండలం ఆంధ్రా సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణా రాష్ట్రం మిర్యాలగూడ నుంచి దాచేపల్లి వరకు ప్రయాణం చేస్తున్న తెలంగాణా ఆర్టీసీ బస్సు దాచేపల్లి మండలం శ్రీనగర్ సమీపంలోని ఆంధ్రా సిమెంట్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చే సరికి ముందుగా వెళ్తున్న లారీ ఒక్కసారిగా బ్రేక్ వేశారు. దీంతో ఆ బస్సు ముందు వెళ్తున్న లారీని బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనతో బస్సులో ప్రయాణం చేస్తున్న ఏనిమిది మందికి స్వల్ప గాయాలు కాగా బస్సు డ్రైవర్‌కు కుడి కాలు విరిగింది. ఈ బస్సులో ప్రయాణ సమయంలో 45 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ సంఘటనతో బస్సులో ఉన్న ప్రయాణికులు కేకలు, అరుపులు వేయటంతో చుట్టు పక్కల వారు సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న దాచేపల్లి సీఐ భాస్కర్ రావు, ఎస్ఐ పాపారావులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను గురజాల ప్రభుత్వాస్పత్రికి, పిడుగురాళ్లలోని ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు.

పాప మృతిపై వివరాలు సేకరించిన వైద్యాధికారులు


75 తాళ్లూరు పీహెచ్‌సీలో వ్యాక్సిన్‌ను పరిశీలిస్తున్న డీఐవో డాక్టర్ రాంబాబు

పెదకూరపాడు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): 13 నెలల పాప గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందటంతో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రాంబాబు, జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్లు వివరాలను సేకరించారు. పెదకూరపాడులో నర్సింహ్మారావు కుమార్తె 13 నెల పాప ఆనారోగ్యం పాలవ్వటంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చేర్చించారు. వారం రోజుల అనంతరం పాప మృతి చెందటంతో శనివారం పెదకూరపాడు వచ్చిన అధికారులు జాన్ గృహంతో పాటు పరిసరాల్లోని గృహాలను సందర్శించి ఎమైనా జ్వరాలు ఉన్నాయా అంటూ చుట్టు పక్కల వారితో స్థానిక ఆరోగ్య సిబ్బందిని అడిగి సమాచారాన్ని సేకరించారు. వీరి వెంట 75 తాళ్లూరు పీహెచ్‌సీ ఇన్‌చార్జ్ వైద్యులు డాక్టర్ పరిమళ, శ్రీను, సూపర్‌వైజర్లు మల్లేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా సందర్శించి వ్యాక్సిన్ ఎలా ఉందో ఐఎల్‌ఆర్‌ను పరిశీలించారు. సంబంధిత రికార్డులను కూడా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి : ఆర్డీవో


అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి

అమరావతి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం పురస్కరించుకుని అమరేశ్వరాలయం సందర్శించే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సత్తెనపల్లి ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి దేవాలయ, రెవెన్యూ, పోలీసు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం దేవస్థాన కార్యాలయంలో ఆర్డీవో ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. దేవస్థాన పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, కృష్ణానది వద్ద ప్రత్యేక భద్రతపై దృష్టి సారించాలన్నారు. ఆలయంలో స్వామి దర్శనం భక్తులకు సౌకర్యవంతంగా జరిగేలా చూడాలని, క్యూలైన్లలో తాగునీరు సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యం వల్ల మహిళలు అధికంగా స్వామిని దర్శించుకునేందుకు వచ్చే అవకాశం ఉందని భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. సమావేశంలో దేవస్థాన సహాయ కమిషనర్ రేఖ, తహసీల్దార్ దానియేలు, సీఐ అచ్చయ్య, ఎస్ఐ రాజశేఖర్, అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల పేరుతో వైసీపీ మరో డ్రామా

● టీడీపీ నాయకుల విమర్శ

క్రోసూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కోటి సంతకాల పేరుతో కోల్పోయిన ఉనికిని కాపాడుకోవటానికి వైసీపీ మరో నాటకానికి తెరలేపిందని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ ఏపూరి నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కాంట్ర కోటయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు మొగల్ జాన్ విమర్శించారు. శనివారం వారు క్రోసూరులో మాట్లాడుతూ పీపీపీ విధానం అంటే వైసీపీ నాయకులకు కనీస అవగాహన లేదన్నారు. జగన్ ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.1550 కోట్లు తప్ప మెడికల్ కళాశాలల నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 1700 సీట్లు విద్యార్థులు కోల్పోయారన్నారు. 28 మెడికల్ కళాశాలలను స్థాపించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని, దీనివల్ల మెడికల్ సీట్లు అదనంగా లభించబోతే కూడా ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. వైసీపీ నాయకులు దుష్ప్రచారాలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ దుద్దుల యోహాన్, టీడీపీ నాయకులు తోకా వెంకటరావు, గుడిపాడు బాషా, షేక్ సలాం, బంగారు మైనుల్ బాబు పాల్గొన్నారు. బెల్లంకొండ - అమరావతి రహదారికి రూ.25 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు నరసరావుపేటలో కార్తీక వన సమారాధన

నకరికల్లు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కుంకలగుంట వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 16వ కార్తీక వన సమారాధన నరసరావుపేటలోని ఎస్‌పీ గ్రాండ్(కొత్తపల్లి వంతెన ఫ్లాజా)లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కుంకలగుంటకు చెందిన కుటుంబాలు నరసరావుపేటలో స్థిరపడి కుల, మతాలకు అతీతంగా కార్తీక వన సమారాధనను ప్రతి ఏడాది జరుపుకోవటం ఆనవాయితీగా మారింది. ఇందులో భాగంగా నరసరావుపేటలో నివాసం ఉంటున్న కుంకలగుంట కుటుంబ సభ్యులందరూ ఈ వేడుకల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

బొల్లాపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాలయంలో అసిస్ట్, ఐటీసీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్పంచ్, ఎస్‌హెచ్‌జీ ఈవోపీఎలకు ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిథి అసిస్ట్ ట్రైనర్ బొల్లయ్య మాట్లాడుతూ గ్రామాల్లో తడి, పొడి చెత్త వేరు చేసి సేకరించాలని సూచించారు. తద్వారా స్వచ్ఛ గ్రామాలుగా ఏర్పరుచు కోవాలన్నారు. ఎంపీడీవో మాధురి, ఈవోపీఆర్డీ శ్రీనుబాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


యుగంధర్‌ను అభినందిస్తున్న అధ్యక్షుడు విజయకుమార్, సుబ్బరాయగుప్త తదితరులు

సబ్ జూనియర్ నేషనల్ డాడ్జ్‌బాల్ చాంపియన్‌షిప్‌కు ఎస్‌ఎస్‌ఎన్ విద్యార్థి

నరసరావుపేట టౌన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): గుజరాత్‌లో నవంబరు 14నుంచి 17వ తేదీ వరకు జరిగే 10వ సబ్‌జూనియర్ నేషనల్ డాడ్జ్‌బాల్ చాంపియన్‌షిప్ 2025-26 పోటీలకు ఎస్‌ఎస్‌ఎన్ కళాశాల విద్యార్థి యుగంధర్ ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ సుధీర్ శనివారం తెలిపారు. ఈ నెల 8, 9 తేదీలలో చిలుమూరులో జరిగిన 10వ రాష్ట్ర సబ్‌జూనియర్ అంతర్ జిల్లాల పోటీలలో యుగంధర్ ఈ ఘనత సాధించాడన్నారు. యుగంధర్‌ను కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ, కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త, జాయింట్ సెక్రటరీ ఊటుకూరి వెంకట అప్పారావు, వైస్‌ప్రిన్సిపాల్ పీ శ్రీనివాససాయి, పీడీ డాక్టర్ యక్కల మధుసూదనరావు అభినందించారు.


మహబూబ్ మస్తాన్‌వలిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ తదితరులు

ఏఎన్‌యూ జూడో జట్టుకు వాగ్దేవి విద్యార్థి ఎంపిక


నరసరావుపేట టౌన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఏఎన్‌యూ జూడో జట్టుకు వాగ్దేవి డిగ్రీకళాశాల విద్యార్థి మహబూబ్ మస్తాన్‌వలి ఎంపికయ్యాడని ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ శనివారం తెలిపారు. ఈ నెల 24, 25 తేదీలలో ఏఎన్‌యూలో జరిగి అంతర్ కళాశాలల జూడో పోటీలలో అండర్ 90 వెయిట్ కేటగిరి విభాగంలో ఈ ఘనత సాధించాడన్నారు. నవంబరు 10 నుంచి 14 వరకు భూపాల్ ఎస్‌ఏజీయూ యూనివర్సిటీలో జరిగే అంతర విశ్వవిద్యాలయాల పోటీలలో ఏఎన్‌యూ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. మస్తాన్‌వలిని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్‌బాబు, పి.కృష్ణారావు, ఇ.కృష్ణకిషోర్, పీడీ రాజామెర్సిన్ అభినందించారు.


ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులు

జిల్లా ఫుట్‌బాల్ జట్టు ఎంపికల్లో విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట రూరల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): కోటప్పకొండలోని జడ్పీహెచ్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన అండర్ 14, అండర్ 17 బాలుర ఫుట్‌బాల్ జిల్లాజట్టు ఎంపికల్లో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు స్కూల్ చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్‌రావు తెలిపారు. అండర్ 14 విభాగం నుంచి రామ్‌సాయిరెడ్డి(గ్రేడ్ 8), హేమంత్(8), నౌషద్(8), అఖిలాష్(8), మను సిద్ధార్థ(9), వర్ధన్(8), వరుణ్(8) రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17 విభాగం నుంచి రాఘవరెడ్డి (గ్రేడ్ 10), అఖిలేష్(10), అక్బర్ అలీ(9), మంజునాథ్(9) అర్హత సాధించారు. చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్‌రావు, డైరెక్టర్ నాగోతు సబిత, ప్రిన్సిపాల్ రేఖా పులేకర్, పల్నాడు డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ సురేష్‌కుమార్, కోచ్ జె.శివశంకర్ విద్యార్థులను అభినందించారు.

ఏఎన్‌యూ జూడో జట్టుకు కృష్ణవేణి విద్యార్థి ఎంపిక


శ్రావణ్‌కుమార్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, పీడీ ఈదర ఆదిబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఏఎన్‌యూ జూడో జట్టుకు కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థి పీ శ్రావణ్ కుమార్ మైనస్ 90 వెయిట్ కేటగిరిలో ప్రతిభచాటి ఎంపికయ్యాడని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఏఎన్‌యూ అంతర్ కళాశాలల పోటీలు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24 నిర్వహించారు. పోటీలలో శ్రావణ్‌కుమార్ ఎంపికయ్యాడన్నారు. నవంబరు 11నుంచి 15వరకు భూపాల్‌లోని ఎస్‌ఏజీఈ యూనివర్సిటీలో నిర్వహించే అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఏఎన్‌యూ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. శ్రావణ్‌కుమార్‌ను పీడీ ఈదర ఆదిబాబు, అధ్యాపకులు అభినందించారు.

మున్సిపల్ కార్మికుల బైక్ ర్యాలీ

వినుకొండటౌన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొంటూ శనివారం వినుకొండ మున్సిపాలిటీ కార్మికులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ పిలుపు మేరకు ఈ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, సమస్యల పరిష్కారానికి నవంబరు 3 నుంచి సమ్మెలోకి వెళ్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాయబారం వందనం, కొప్పెరపు మల్లికార్జున, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, వ మున్సిపల్ వ ర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.


బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్మికులు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

● ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

శావల్యాపురం, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించి పురుషులకు ధీటుగా నిలవాలని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. శావల్యాపురంలోని గుంటూరు - కర్నూలు జాతీయ రహదారి పక్కన కొత్తగా ఏర్పాటుచేసిన జండార్ కేంద్రాన్ని, మండల సమాఖ్య కార్యాలయాన్ని డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణితో కలసి ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం జీవీ మాట్లాడుతూ మహిళల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జండార్ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలకు సమస్యలు ఎదురైనపుడు జండార్ కేంద్రం సిబ్బందికి తెలియజేస్తే.. వాటిని వెంటనే పరిష్కరించడంతో పాటు పోలీసుల ద్వారా రక్షణ కూడా కల్పించడం జరుగుతుందన్నారు. పీఎం


జండార్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

సూర్యఘర్ బిజిలి యోజన పథకంపై గ్రామసమైక్య సిబ్బంది గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఎక్కువ మొత్తంలో సూర్యఘర్ పథకంలో ప్రజలను భాగస్వాములను చేసినవారికి శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ద్వారా సీసీలకు రూ.లక్ష, వీవోఏలకు రూ.50 వేలు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామన్నారు. అనంతరం 41 డ్వాక్రా సంఘాలకు రూ.6కోట్లు విలువైన బ్యాంక్ లింకేజీ చెక్కును జీవీ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కోయ రజని, ఉపాధ్యక్షురాలు గోనుగుంట్ల భారతి, ఏపీఎంలు వాసుబాబు, రామారావు, టీడీపీ మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, సొసైటీల చైర్మన్‌లు గడిపూడి విశ్వనాథం, గోపాళం శివప్రసాద్, డీసీ చైర్మన్ మందలపు వెంకటనారాయణ, సీనియర్ నేతలు యరమాసు కోటేశ్వరరావు, గోరంట్ల హనుమంతరావు, గద్దె వీరమస్తాన్ రావు, బొల్లా పేరయ్య, దొడ్డా ఏడుకొండలు, అమృతపూడి కోటయ్య పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

● పీఎంఏవై గృహాలపై అధికారులతో ప్రత్తిపాటి సమీక్ష


సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబరు25 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద చిలకలూరిపేట అర్బన్ పరిధిలో మంజూరైన 207 గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. నియోజకవర్గానికి మంజూరైన గృహ నిర్మాణాలపై ఆయన శనివారం గృహనిర్మాణ శాఖ అధికారులతో తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీ ఇళ్లులేని కుటుంబాలు, గతంలో నిర్మించుకొని నివాసముండని కుటుంబాల వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో లబ్ధిదారులను నవంబరు 5లోపు గుర్తించి వారి సొంతింటి కల నెరవేర్చాలని సూచించారు. పట్టణాల్లో ఇల్లు కట్టుకునేవారికి రూ.2.50లక్షలు, గ్రామీణ ప్రాంతాలవారికి రూ.1.80లక్షలు ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. గృహ లబ్ధిదారుల ఎంపికకు కేంద్రం ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టిందని చెప్పారు. సమావేశంలో గృహనిర్మాణశాఖ డీఈ కె.సాంబయ్య, ఏఈలు కె. విజయ్‌కుమార్, బి.నరేంద్ర, షేక్ గౌస్‌బాషా, నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త ఎన్.సదాశివరావు పాల్గొన్నారు.

రద్దయిన టిడ్కో గృహాలపై అభ్యంతరాలకు అవకాశం

స్థానిక చెరువురోడ్డులోని నిర్మించిన టిడ్కో గృహాలను గతంలో కేటాయించిన 59మందికి వివిధ కారణాలతో రద్దుచేశారు. కాలనీలో మొత్తం 4,512 గృహాలను అర్హులకు కేటాయించారు. అయితే బ్యాంకు రుణాలకు సంబంధించి జారీచేసిన నోటీసులను కొందరు స్వీకరించలేదు. నోటీసులు అందుకున్న కొందరు వివరణ ఇవ్వలేదు. మరికొందరి ఆచూకీలేదు. పరిశీలనలో లబ్ధిదారుల్లో కొందరు చనిపోవడం, అనర్హులుగా ఉండటం, గృహాలపై ఆసక్తిలేకపోవడం వంటి విషయాలు అధికారుల దృష్టికి వచ్చాయి. దీంతో వారి గృహ లబ్ధిని రద్దు చేస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు శనివారం ప్రకటించారు. వార్డు పరిధిలోని సచివాలయం నోటీసుబోర్డులో ప్రజాపరిశీల నిమిత్తం ఉంచినట్లు తెలిపారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 31వ తేదీలోపు సచివాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో తెలియజేయాలని చెప్పారు.

గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి: జీవీ


ఎంపీడీవోలతో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

వినుకొండ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా గ్రామాల్లో పారిశుధ్యం క్షీణించకుండా మెరుగైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. చీఫ్ విప్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపీడీవోలతో సమీక్షించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నా రు. 15వ ఆర్థికసంఘం నిధులను గ్రామాల్లో ప్రజల మౌలికవసతులు కల్పించేందుకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుచేయాలని సూచించారు.సమావేశంలో బొల్లాపల్లి, ఈపూరు, వినుకొండ, శావల్యాపురం, నూజెండ్ల మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు

● డీఈవో చంద్రకళ


పాఠశాలలో భోజనం పరిశీలిస్తున్న డీఈవో చంద్రకళ

నరసరావుపేట రూరల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు డీఈవో చంద్రకళ తెలిపారు. లింగంగుంట్ల గ్రామంలోని శంకర భారతీపురం జడ్పీ హైస్కూలును డీఈఓ శనివారం తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు పక్కాగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. నూరు శాతం ఉత్తీర్ణత కోసం చేస్తున్న ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఆమె వెంట ఎంఈవో నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

రైతుల వద్ద హార్టీకల్చర్ అసిస్టెంట్ నగదు వసూళ్ళు

గుంటుపాలెం(శావల్యాపురం), అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): డీఏపీ, యూరియా ఎరువులు ఇప్పిస్తానని ఆశచూపి రైతుల వద్ద హార్టీకల్చర్ అసిస్టెంట్ నగదు వసూలుచేసిన సంఘటన మండలంలోని గుంటుపాలెం గ్రామసచివాలయంలో ఆలస్యంగా వెలుగుచూసింది. యూరియా కోసం రైతులు ఇబ్బందులను గ్రహించిన హార్టీకల్చర్ అసిస్టెంట్ ఎరువులు ఇపిస్తానని గుంటుపాలెం, వయ్యకల్లు గ్రామాల్లోని రైతుల వద్ద కొంతనగదు తీసుకొన్నాడు. వయ్యకల్లులో ఒక రైతు దగ్గర రూ.50వేలు తీసుకొని ఎరువులు ఇప్పించడంతో దాన్ని నమ్మిన మరికొంతమంది రైతులు నగదు ఇచ్చారు. అప్పటినుండి అతను విధులకు హాజరుకాకపోవడంతో రైతులకు అనుమానం వచ్చి ఆరా తీయగా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అంతేకాక ఖరీఫ్‌లో రైతుల పంటలకు కూడా ఈక్రాప్ నమోదుచేయలేదు. గుంటుపాలెం, వయ్యకల్లులో ఇంతవరకు ఈక్రాఫ్ నమోదు చేసిన దాఖలాలేవని రైతులు అధికారులతో చెప్పడంతో శుక్రవారం హార్టీకల్చర్ అసిస్టెంట్ సచివాలయం వద్దకువచ్చి గుంటుపాలెం రైతుల వద్ద ఈక్రాఫ్ చేస్తానని చెప్పి పట్టాదారుపాసుపుస్తకాలు, ఆధార్‌కార్డులు తీసుకొనివెళ్ళాడు. కానీ పొలానికి వెళ్ళకుండా రైతులు లేకుండా ఈక్రాఫ్‌ను ఎలా చేస్తాడని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అతనిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇన్‌చార్జి ఎంఏవో రామినేని రామారావును వివరణ కోరగా హార్టీకల్చర్ అసిస్టెంట్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని, అతని వేతనాన్ని నిలిపివేశామని, షోకాజ్ నోటీసులు కూడా ఇచ్చామన్నారు.

ఘనంగా నాగుల చవితి పర్వదినం


రొంపిచర్ల, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో నాగుల చవితి పర్వదినాన్ని శనివారం భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రొంపిచర్లలోని శంకరస్వామి, వడ్లమూడివారిపాలెంలోని నీలకంఠేశ్వరస్వామి, విప్పర్లలోని వల్లభేశ్వరస్వామి, కొనకంచివారిపాలెం, అలవాల, గోగులపాడు,బుచ్చిపాపన్నపాలెంలోని నాగేంద్ర స్వామి విగ్రహాలు, పుట్టలవద్ద పూజలు చేశారు.

● వినుకొండ: వినుకొండలో నాగుల చవితి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎన్ఎస్పీ కాలనీలోని శ్రీలలితాంబిక సోమలింగేశ్వర స్వామి దేవస్థానం, పాత శివాలయం, చెక్‌పోస్టు సెంటర్‌లోని పుట్టవద్దకు తెల్లవారుజాము నుంచి మహిళలు చేరుకొని పాలుపోసి కార్తీక దీపారాధన వెలిగించారు.

● ఈపూరు: నాగులచవితి వేడుకలను మండల గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు శివాలయాలలో ప్రత్యేక పూజలు జరిపించారు. కొచ్చర్ల, ముప్పాళ్ళ, కొండ్రముట్ల శివాలయాలలో అయ్యప్ప, శివ, భవానీ మాల ధారులు ప్రత్యేక పూజలు జరిపించారు.

● నాదెండ్ల: మండలంలోని పలు గ్రామాల్లో నాలుగుచవితిని మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గణపవరంలో శివనాగేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి కుమార్తె డాక్టర్ స్వాతి, మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు ప్రత్యేకపూజలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

● బొల్లాపల్లి: మండలంలోని వెల్లటూరు, పేరూరుపాడు, రేమిడిచర్ల తదితర గ్రామాల్లో నాగులచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.


ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, డాక్టర్ కత్తెర సురేష్ కుమార్

ఎంపీ లావుతో జడ్పీ చైర్‌పర్సన్ భేటీ

గుంటూరు సిటీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలతో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా శనివారం భేటీ అయ్యారు. ఎంపీ నివాస గృహంలో ఆయనను కలిసి పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ నెల 29వ తేదీన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసిన సంగతి కూడా తెలిపినట్లు తెలిసింది. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేశ్ కుమార్ కూడా పాల్గొన్నారు.

ఎస్ఐగా బాలకృష్ణ బాధ్యతల స్వీకరణ

వినుకొండటౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణ ఎస్ఐగా బాలకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. బండ్లమోటులో విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ వినుకొండ పట్టణ ఎస్ఐగా బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న షమిర్ బాషా బండ్లమోటుకు బదిలీ అయ్యారు.


ఎస్ఐ బాలకృష్ణ

నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ

వినుకొండ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): యంగ్‌స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, శివయ్యస్తూపం సెంటర్‌లతో పాటు పలు కూడళ్లలో శుక్రవారం రాత్రి నిరాశ్రయులకు దుప్పట్లు పంచారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పమిడిపల్లి అనిల్‌రాజ్, మేడం అశోక్, ఉపాధ్యక్షుడు మనోహర్‌బాబు, కడియం సునీల్, రత్నం రాజు, ధూళిపాళ్ళ శ్రీను, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో వేల్పూరు జట్టుకు ద్వితీయస్థానం

వేల్పూరు(శావల్యాపురం), అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి కళోత్సవం పోటీల్లో వేల్పూరు జడ్పీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ద్వితీయస్థానం పొందారని హెచ్‌ఎం మహబూబ్ సుభాని శనివారం తెలిపారు. విజయవాడలో ఈ నెల 23, 24వ తేదీల్లో కళోత్సవం లఘునాటిక పోటీలు జరిగాయని చెప్పారు. ఈ పోటీలలో పాఠశాలకు చెందిన సాయికృష్ణ, సంజయ్, అశోక్, యశస్వినీతో కూడిన జట్టు లఘునాటికను ప్రదర్శించి ఆకట్టుకున్నట్లు తెలిపారు. గైడ్ టీచర్ జ్యోతి శ్రీనివాసరావును జడ్పీటీసీ పారా హైమావతి, నాయకులు బొల్లా పేరయ్య, సాదినేని కృష్ణమూర్తి, ఎస్‌ఎంసీ చైర్మన్ దన్నవరపు శ్రీనివాసరావు, సంద్రపాటి చలపతిరావు అభినందించారు.

వరి, పత్తి పంటలను సంరక్షించుకోవాలి

చిలకలూరిపేట, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి):తుపాను నేపథ్యంలో వరి, పత్తిపంటల రక్షణ చర్యలను ఏవో సీహెచ్ సరిత శనివారం రైతులకు సూచించారు. వేలూరు, మానుకొండవారిపాలెం గ్రామాల్లో ఆమె పర్యటించారు. ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించాలన్నారు.

● వినుకొండ: పంట పొలాల్లో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో వరలక్ష్మి రైతులకు సూచించారు. తెగుళ్ల సోకకుండా రైతులకు పలు సూచనలు చేశారు.

జాతీయ రహదారిపై డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

యడ్లపాడు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాల నివారణలో భాగంగా పదహారో నంబరు జాతీయ రహదారిపై యడ్లపాడు మండలం తిమ్మాపురం కొత్త బైపాస్ మార్గంలో పోలీసులు శుక్రవారం రాత్రి ఆకస్మికంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ట్రావెల్స్ బస్సులు, సరుకు రవాణా వాహనాల డ్రైవర్లను బ్రీత్ ఎనలైజర్‌లతో పరీక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

నలుగురు జూదరుల అరెస్టు

మండలంలోని కొండవీడు గ్రామ పరిధిలో పేకాడుతున్న నలుగురు జూదరులను పోలీసులు అరెస్ట్ చేశారు. గ్రామంలోని డంపింగ్‌యార్డు సమీపంలో పేకాడుతున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ శివరామకృష్ణ తెలిపారు. వారి నుంచి రూ. 620 నగదు స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు.

అక్రమ మైనింగ్‌పై అధికారుల చర్యలు

● రూ.82వేలు అపరాధ రుసుం విధింపు

యడ్లపాడు మండలంలో అనుమతులు లేకుండా జరుపుతున్న క్వారీయింగ్‌పై మైనింగ్ అధికారులు కఠినచర్యలు తీసుకున్నారు. ఈ నెల 13న మండలంలోని ఉప్పరపాలెం గ్రామపరిధిలోని కొండ క్వారీలలో అధికారులు దాడులు నిర్వహించారు. దాడులలో అనుమతులు లేకుండా క్వారీయింగ్ చేసి బండరాళ్ళను క్రషర్‌కు తరలిస్తున్నట్లు గుర్తించిన అధికారులు క్వారీలోని ఎస్కవేటర్‌ను, టిప్పర్‌ను సీజ్ చేశారు. రూ.82,816 అపరాధరుసుం విధించినట్లు ఏడీ నాగిని శనివారం తెలిపారు.

నేడు మెగా వైద్య శిబిరం

బొల్లాపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): బొల్లాపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో ఆదివారం మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు రమేష్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ పి.రమేష్ శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. బీపీ, షుగర్, ఈసీజీ, పీఎఫ్‌టీ పరీక్షలు, గుండె జబ్బులు, ఊపిరి తిత్తులు, ఎముకులు, కీళ్ళ, దంత వైద్య పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు.

ఓబీసీ సంక్షేమ సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణరాజు

బొల్లాపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలానికి చెందిన ఇరుపాక్షి సత్యనారాయణరాజు నియమితులయ్యారు. శనివారం సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాదు యాదవ్ నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణరాజు.. వరప్రసాదు యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నవంబరు 1న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్ కోసం గుంటూరులో రాష్ట్రస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో బీసీల సమగ్రఅభివృద్ధి, సాధికారిత సాధ్యమన్నారు.

ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు


అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు కలెక్టర్ కృతికా శుక్లా చేపట్టారు. అందులో భాగంగా ప్రతి నెలా నాలుగో శనివారం ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారు. ఈ నెల నాలుగో శనివారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందించారు. 22 దరఖాస్తులు అందగా కలెక్టర్ సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను అందజేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల నాలుగో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్

నరసరావుపేట రూరల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ నేపథ్యంలో పల్నాడు జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఈఈ రాంబాబు తెలిపారు. విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా విద్యుత్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశామని, జిల్లాలో ఎక్కడైనా విద్యుత్ అంతరాయం ఏర్పడినా, విద్యుత్ తీగలు తెగిపడినా కంట్రోలు రూమ్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. నరసరావుపేట డివిజనల్ కంట్రోల్ రూమ్ నెం.94408 17539 సమాచారం అందించాలని తెలిపారు.

29న మెగా జాబ్ మేళా


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీమ్ మొహిద్దీన్ తదితరులు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 29న మెగా జాబ్‌మేళాను నిర్వహించనున్నారు. శనివారం నరసరావుపేటలో పోస్టర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల వంటి సంస్థలు పరిశ్రమలతో భాగస్వామ్యం చేసుకొని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను సృష్టించడం అభినందనీయమన్నారు. కళాశాల చైర్మన్ షేక్‌మీరావలి మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాతో సమీపప్రాంతాల యువతకూ అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ షేక్ కరీ మ్‌మొహిద్దీన్, షేక్‌మస్తాన్‌షరీఫ్, ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మున్సిపల్ కంట్రోల్ రూం ఏర్పాటు

చిలకలూరిపేట, అక్టోబరు25 (ఆంధ్రజ్యోతి): తుపాను నేపథ్యంలో తక్షణ సహాయక చర్యల కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసినట్టు మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు శనివారం తెలిపారు. కంట్రోల్ రూం టెలిఫోన్ నం.08647-253994కు ప్రజలు అత్యవసర సమాచారాన్ని తెలియచేయవచ్చన్నారు.

వాగుల వద్ద ముందు జాగ్రత్త చర్యలు

తుపాను నేపథ్యంలో మండలంలో ముందు జాగ్రత్తచర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దారు షేక్ మహమ్మద్ హుస్సేన్ శనివారం తెలిపారు. తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, అత్యవసర సేవలకు 98499 04025 నంబరుకు సంప్రదించాలని చెప్పారు.

అప్రమత్తంగా ఉండాలి

బొల్లాపల్లి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఈ నెల 29వ తేదీ వరకు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఎ.సుధాకర్ తెలిపారు. తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటుచేశామని.. అత్యవసరసేవలకు 8639706631లో సంప్రదించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం

నరసరావుపేట టౌన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నరసరావుపేట శాఖ సర్వసభ్యసమావేశం శనివారం సంఘ భవనంలో జరిగింది. ప్రెసిడెంట్ మానం సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో సంఘం కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర సెక్రటరీ రామకృష్ణారావు నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

వినుకొండ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, పల్నాడు జిల్లా ఇన్‌చార్జి రామకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సీజేఐపై దాడికి నిరసనగా నవంబరు 1న చేపట్టబోయే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డి.నాగయ్య, కిరణ్‌మాదిగ, కె.శ్యామ్‌మాదిగ, రవిమాదిగ, పి.రమేష్ మాదిగ, ఆర్.ఠాగూర్‌మాదిగ, బి.ఏడుకొండలు మాదిగ, పి.కన్ని మాదిగ, ముసలయ్య మాదిగ, అశోక్‌మాదిగ, సంజీవ్‌బాబుమాదిగ, వెంకటరమణ, ప్రభాకర్‌మాదిగ, మోషేమాదిగ, ఆనంద్‌మాదిగ, జోసెఫ్ మాదిగ పాల్గొన్నారు.

జూడో పోటీలకు ధనలక్ష్మీ కళాశాల విద్యార్థి

ఈపూరు, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మీ వ్యాయామ కళాశాల విద్యార్థిని జాలాది దర్శిని అంతర విశ్వవిద్యాలయాల జూడో పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ చుండూ వెంకటరావు శనివారం తెలిపారు. ఈ నెల 24న ఏఎన్‌యూలో నిర్వహించిన అంతర కళాశాలల జూడోపోటీలలో ప్రతిభకనబరిచి తదుపరి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. నవంబరు 10 నుంచి భోపాల్ యూనివర్సిటీలో జరిగబోయే పోటీలలో ఏఎన్‌యూ జట్టుకు దర్శిని ప్రాతినిధ్యం వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థినిని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు బలరాంనాయక్, అరవింద్, దాసు, సాయిప్రసాద్ అభినందించారు.

ఎక్సైజ్ సురక్ష యాప్‌పై అవగాహన

నరసరావుపేట లీగల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎక్సైజ్ సురక్షయాప్‌పై వినియోగదాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ ఆధ్వర్యంలో అన్ని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలు ప్రత్యేకంగా కరపత్రాలు రూపొందించి బార్, రెస్టారెంట్లు, వైన్‌షాపుల వద్ద వినియోగదారులకు అవగాహనకల్పించారు. నరసరావుపేటలో ఎక్సైజ్ సీఐ సోమయ్య పాల్గొన్నారు.

● రొంపిచర్ల: రొంపిచర్ల గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. తేరు కార్యక్రమంలో భాగంగా మద్యపానం, ధూమపానం, గంజాయి వంటి వాటివల్ల కలిగే అనర్థాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన సురక్షాయాప్ గురించి ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు వివరించారు. ఎక్సైజ్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

నరసరావుపేట రూరల్, అక్టోబర్ 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోటబజార్ పులుపులవారి వీధిలో ఉన్న శ్రీవీరాంజనేయ సహిత శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయ రాతి నిర్మాణానికి ఊటుకూరి వెంకటేశ్వరరావు ధర్మపత్ని శివ మాధవి రూ.1,00,116, కొప్పురావూరి తేజస్విని రూ.11,116 విరాళం శనివారం దేవస్థాన కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు వనమా కృష్ణ, కోవూరు శివ శ్రీనుబాబు, గజవల్లి మురళి పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న దాతలు